నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 8-2-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 161 | పేజీలు: 4 | వెల: రూ.1/-

భక్తులకు శుభవార్త..ఇంటికే సమ్మక్క, సారలమ్మ ప్రసాదం : మంత్రి ఐకే రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 7:మేడారం సమ్మక్క, సారలమ్మ వారి ప్రసాదంను ఆర్టీసీ పార్సిల్ సర్వీస్‌తో పాటు పోస్ట్ ద్వారా భక్తుల ఇళ్ల వద్దకు చేర్చనున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ, తపాలా, ఐటీ శాఖల సహకారంతో డోర్ డెలివరీ చేసేలా దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తుందని ఆయన తెలిపారు.

అమ్మవారి ప్రసాదంను డోర్ డెలివరీ చేసేందుకు ఇండియన్ పోస్టల్, ఆర్టీసీ, ఐటీ శాఖల సేవలను వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు. అమ్మవారి ప్రసాదం నేరుగా పొందలేని వారికి..ఆర్టీసీ పార్సిల్ సర్వీస్ లేదా పోస్ట్ ద్వారా తమ ఇంటికే చేరవేసేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.భక్తుల ఆర్డర్ మేరకు ఇంటి నుంచే బెల్లం- బంగారం ప్రసాదం అమ్మవారికి సమర్పించే వారి కోసం కూడా ఆర్టీసీ సంస్థ భక్తుల ఇంటికి వచ్చి ప్రసాదాన్ని తీసుకుని వెళ్లనుందని, దానిని అమ్మవారికి సమర్పించి..భక్తులకు అందేజేయనున్నట్లు వెల్లడించారు.ఆన్ లైన్‌లో మీ సేవ లేదా టీయాప్ ఫోలియో ంంఖఖ-ఈఖఒఎా (మొబైల్ ప్లే స్టోర్ డౌన్ లోడ్ చేసుకుని)లో బుక్? చేసుకోవాలన్నారు. అనంతరం వారికి పోస్టల్ సేవల ద్వారా ప్రసాదాన్ని డోర్ డెలివరీ చేస్తారని మంత్రి తెలిపారు.ఆర్టీసీ పార్సిల్ సేవల ద్వారా ప్రసాదాన్ని పొందాలనుకునే వారు ఆ సంస్థను సంప్రదించాలని అన్నారు. ఈ సేవలకు గాను ఒక ప్రసాదం ప్యాకెట్ కు భక్తులు రూ. 225 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

సింగరేణి జోలికి వస్తే బీజేపీపై ఉద్యమమే.. అది కోల్ మైన్ కాదు.. గోల్డ్ మైన్ : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 7:తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి గత ఏడేండ్ల కాలంలో అభివృద్ధి ప్రస్థానంలో అద్భుతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థను ప్రయివేటీకరణ చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తోందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి జోలికి వస్తే ఢిల్లీ తల్లడిల్లాల్సిందే అని, బీజేపీపై మరో ఉద్యమం తప్పదు ఆయన తేల్చిచెప్పారు. అది కోల్ మైన్ కాదు.. గోల్డ్ మైన్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి కేటీఆర్ ఘాటైన లేఖ రాశారు.

సింగరేణి నల్ల బంగారం.. తెలంగాణకే కొంగు బంగారం..

నిన్న నల్లచట్టాలతో రైతులను నట్టేట ముంచే కుట్ర చేసిన కేంద్ర ప్రభుత్వం.. నేడు నల్లబంగారంపై కన్నేసి సింగరేణిని నిలువునా దెబ్బతీసే కుతంత్రం చేస్తోందని కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సింగరేణిలోని నల్లబంగారం యావత్ తెలంగాణకే కొంగుబంగారమని, సింగరేణిని దెబ్బతీస్తే కేంద్రంలోని బీజేపీ కోలుకోని విధంగా దెబ్బతినడం ఖాయమని మంత్రి కేటిఆర్ హెచ్చరించారు.

బీజేపీపై మరో ఉద్యమం తప్పదు..

కేంద్రం సింగరేణిపై ప్రైవేటు వేటు వేస్తే బీజేపీపై రాజకీయంగా వేటు వేసేందుకు తెలంగాణ సమాజం సిద్ధంగా ఉందని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. సిరులు కురిపించే సింగరేణి జోలికి వస్తే కార్మికుల సెగ ఢిల్లీకి తాకడం ఖాయమని హెచ్చరించారు. కేంద్ర మెడలు వంచిన రైతు పోరాటాన్ని మరిపించే మరో ఉద్యమానికి సింగరేణి కార్మికులు సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేశారు. సింగరేణి కాపాడుకునేందుకు మేము అన్ని విధాలుగా సింగరేణి బిడ్డలకు, కార్మికులకు అండగా ఉంటామని, వారితో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. సింగరేణిలో ఉన్న జెబిఆర్ఒసి -3, కేకే -6, శ్రవనపల్లి ఓసీ, కోయగూడెం గనులను సింగరేణి సంస్థకు కేటాయించకుండా వాటికోసం వేలంలో పాల్గొనాలని నిర్దేశించడంపైన మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాల బాటలో నడుస్తున్న సింగరేణి బలోపేతం చేసేందుకు అవసరమైన బొగ్గు గనులను కేటాయించాల్సింది పోయి.. గనుల వేలంలో పాల్గొనాలని కేంద్రం నిర్ణయించి.. ఆ మేరకు ముందుకు పోవడం తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అవుతుందన్నారు. ఈ మేరకు సింగరేణికి బొగ్గు గనులను నేరుగా కేటాయించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి కేటీఆర్ ఈ మేరకు ఒక ఘాటైన లేఖ రాశారు.

సింగరేణిలో గణనీయమైన ప్రగతి..

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి గత ఏడేండ్ల కాలంలో 450 లక్షల టన్నుల ఉత్పత్తి నుంచి 670 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగిందని, దీంతోపాటు బొగ్గు తవ్వకాలు, రవాణా, లాభాలు, కంపెనీ విస్తరణ విషయంలోనూ సింగరేణి గణనీయమైన ప్రగతిని సాధిస్తూ వస్తున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రం దేశంలోనే అత్యుత్తమ పి ఎల్ ఎఫ్ ను కలిగి ఉందన్నారు. కేవలం సింగరేణి రాష్ట్రానికే పరిమితం కాకుండా మహారాష్ట్ర తోపాటు పలు దక్షిణాది రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీ ఎత్తున బొగ్గు సరఫరా అందిస్తూ దేశానికి విద్యుత్తు కాంతులను విరజిమ్ముతున్నదన్నారు. దీంతో పాటు సింగరేణి ప్రాంతంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ తన కార్యకలాపాలను విస్తరిస్తూ సింగరేణి ప్రగతి ప్రస్థానంలో దూసుకెళ్తున్నదని మంత్రి తెలిపారు.

ప్రయివేటీకరణ చేస్తే నష్టాల మూటలే..

దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థ ఇవ్వని విధంగా 29 శాతం లాభాల్లో వాటను ఇస్తున్న ఏకైక సంస్థ సింగరేణి అని కేటీఆర్ తెలిపారు. దీంతోపాటు కార్మికుల కోసం ఏ ప్రభుత్వరంగ సంస్థ చేయనన్ని కార్మిక సంక్షేమ కార్యక్రమాలను సింగరేణి చేపట్టిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం, సింగరేణి కార్మిక బిడ్డల కృషితో ఇంతకాలం కార్మికులకు లాభాల్లో వాటాలు అనేది పత్రికల్లో పతాక శీర్షికలు అయ్యాయని, సంస్థను ప్రైవేటుపరం చేస్తే, ఇకనుంచి నష్టాల మూటలు అనేవి ప్రధాన శీర్షికలు అవుతాయని ఆందోళన వ్యక్తంచేశారు. లాభాల బాటలో అద్భుతమైన ప్రగతిపథంలో ఉన్న సింగరేణిని బలహీనపరిచి, నష్ట పూరిత పబ్లిక్ సెక్టార్ కంపెనీగా మార్చి అంతిమంగా ప్రైవేటుపరం చేసే కుట్రను కేంద్రంలోని బీజేపీ అమలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

కుట్రలను ఆపకుంటే తగిన బుద్ధి చెబుతారు..

పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లోనూ ఇదేవిధంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు కావల్సిన ఐరన్ ఓర్ గనులు ఇవ్వకుండా నష్టాలకు గురిచేసిన కేంద్రం దాన్ని ప్రయివేటీకరించేందుకు రంగం సిద్ధం చేసిందన్నారు కేటీఆర్. కేంద్రం దగ్గర ఇప్పటికీ స్టీల్ ప్లాంట్‌కు చెందిన 27 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సరిగ్గా ఇలాంటి కుట్రలనే సింగరేణిపై ప్రయోగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. లాభాల్లో ఉన్న సింగరేణికి సైతం బొగ్గు గనులు లేకుండా చేసి సంస్థను చంపే కుట్రకు తెరలేపిందని కేటీఆర్ అన్నారు. మరోవైపు గుజరాత్ రాష్ట్రంలో మాత్రం అడిగిన వేంటనే లిగ్నైట్ గనులను ఏలాంటి వేలం లేకుండా నేరుగా గుజరాత్ మినరల్ డెవలప్ మెంట్ సంస్థకు కేటాయించినట్టు, తెలంగాణలోని సింగరేణికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. బీజేపీ పాలనలో గుజరాత్‌కో విధానం, తెలంగాణకొక విధానం ఉందన్నారు. తెలంగాణ దేశంలోని ఒక రాష్ట్రం కాదా ప్రశ్నించారు. ఇదీ కేవలం సింగరేణి సంస్థపై మాత్రమే వివక్ష కాదని, ఇది తెలంగాణ రాష్ట్రంపై వివక్ష అన్నారు. కేంద్రం కుట్రలను తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారని, ఈ కుట్రలను అపకుంటే తగిన బుద్ధి చెబుతారు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

సింగరేణి అంటే కోల్ మైన్ కాదు.. గోల్డ్ మైన్..

సింగరేణి అంటే కోల్ మైన్ మాత్రమే కాదని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే గోల్డ్ మైన్ అని మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 16వేల నూతన ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిందన్నారు. కేంద్రం లేవనెత్తిన ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ దళితులు, బహుజనులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దండయాత్రగా మంత్రి అభివర్ణించారు. ఉద్యోగ ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఈ రంగాన్ని ప్రైవేటుపరం చేయడం అంటే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడవడమేనని, రిజర్వేషన్లకు పాతరేసే ఈ కుతంత్రాన్ని ఎట్టిపరిస్థితుల్లో సాగనివ్వబోమని హెచ్చరించారు. ఒక్క మాటలో చెప్పాలంటే, తెలంగాణ యువతకు ఉద్యోగాల గని, సింగరేణి అని కేటీఆర్ స్పష్టంచేశారు.

ప్రయివేటీకరిస్తే వారసత్వ ఉద్యోగాలకు అవకాశం ఉండదు..

సింగరేణిని ప్రైవేటీకరిస్తే వారసత్వ ఉద్యోగాలు దొరికే అవకాశమే ఉండదని, ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి వెళ్ళిన తర్వాత గనులు మూతపడిన కొద్ది కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించే అవకాశం ఉంటుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సింగరేణి కార్మికులకు అందుతున్న హక్కులు, లాభాల్లో వాటా వంటి అన్ని అవకాశాలు పోతాయన్నారు. అంతిమంగా సింగరేణి సంస్థ సమీప భవిష్యత్తులో కనుమరుగైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి ద్వారా రాష్ట్రంలోని రెండు వేల పరిశ్రమలకు బొగ్గు అందుతుందని, ఒకవేళ ఈ సంస్థ ప్రైవేటీకరణ అయితే ఆయా పరిశ్రమలకు బొగ్గు సరఫరా అందడం ప్రైవేట్ కంపెనీల చేతుల్లోకి, వెళ్లి అంతిమంగా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక పురోగతి ప్రమాదంలో పడుతుందన్నారు.

వేలం మానుకోకపోతే.. బీజేపీని తరమడం తథ్యం..

మా దృష్టిలో కేంద్రం సింగరేణిలోని కేవలం నాలుగు బ్లాకులు మాత్రమే వేలం వేయడం లేదని, వేలాది మంది కార్మికుల భవిష్యత్తును బహిరంగ మార్కెట్ లో వేలం వేస్తోందని విమర్శించారు. ఈ వేలంవెర్రి ఆలోచనలు ఇప్పటికైనా మానుకోకపోతే, ఎన్నో విరోచిత పోరాటాలకు, ఉద్యమాలకు కేరాఫ్ గా నిలిచిన సింగరేణి కార్మికులు మరోసారి ఉక్కుపిడికిళ్లు బిగించడం ఖాయమని, కేంద్రంలోని బీజేపీని వెంటపడి తరమడం తథ్యమని రాష్ట్ర మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

జడ్ కెటగిరీ సెక్యూరిటీ కల్పిస్తాం, వద్దనొద్దు.. రాజ్యసభలో హోమ్ మంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:ఏఐఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్? ఒవైసీ కేంద్రం ఇస్తున్న జడ్ కెటగిరీ సెక్యూరిటీని అంగీకరించాలని ఇవ్వాల రాజ్యసభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కోరారు. దీనిపై సమగ్ర విచారణ జరుగుతోందని, యూపీ ప్రభుత్వం నుంచి నివేదిక కూడా కోరామని షా తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఒక కారు, రెండు పిస్టల్‌లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ ఘటనపై ఫోరెన్సిక్ బృందం విచారణ జరుపుతోందని, ఇద్దరు వ్యక్తులను ఉత్తరప్రదేశ్ పోలీసులు ప్రశ్నిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కాగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జడ్ కెటగిరీ భద్రతను అంగీకరించడానికి ఒవైసీ నిరాకరించినందున ఎంపీని మరోమారు అభ్యర్థిస్తున్నట్లు షా చెప్పారు. ఢిల్లీలో బుల్లెట్ ప్రూఫ్ కారుతో పాటు ఆల్ ఇండియా ప్రాతిపదికన అతనికి జి కేటగిరీ అభీఖఈ భద్రతను అందిస్తామని అమిత్ షా తెలిపారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న సీఎం కేసీఆర్

యాదాద్రి,ఫిబ్రవరి 7: యాదాద్రిలోని బాలాలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ముఖ్యమంత్రి కేసీఆర్ దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు కేసీఆర్‌కు ఆశీర్వచనం అందించారు. బాలాలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

స్వామి వారి దర్శనానికి కంటే ముందే కేసీఆర్ ఏరియల్ వ్యూ ద్వారా ఆలయం, యాగస్థలాన్ని పరిశీలించారు. ప్రధానాలయం, కోనేరు, రోడ్లను కేసీఆర్ పరిశీలించారు. అనంతరం కాలినడకన ఆలయం చుట్టూ తిరిగి పలు సూచనలు చేశారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రులు జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, గ్యాదరి కిశోర్, మర్రి జనార్దన్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

మార్చి 28న మహాకుంభ సంప్రోక్షణ దృష్ట్యా.. సుదర్శన యాగం, ఇతర ఏర్పాట్లపై ఆలయ పండితులు, అధికారులతో కేసీఆర్ సమీక్షించి, పలు సూచనలు చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో యాదాద్రిలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు హైదరాబాద్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా

హైదరాబాద్, ఫిబ్రవరి 7: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన ఖరారైంది. ఈ నెల 8న అమిత్ షా ముచ్చింతల్‌కు రానున్నారు. మంగళవారం సాయంత్రం 4:40 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకోనున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గంలో ముచ్చింతల్‌కు చేరుకుంటారు.

ముచ్చింతల్‌లోని సమతామూర్తి కేంద్రాన్ని సందర్శించి, రామానుజాచార్యుల విగ్రహాన్ని దర్శించుకోనున్నారు. అనంతరం 108 దివ్య క్షేత్రాలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకోనున్నారు. యాగశాల పూజల్లో పాల్గొననున్నారు. రాత్రి 8 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి అమిత్ షా తిరిగి వెళ్లనున్నారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో ముచ్చింతల్, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

వారిని ధనవంతులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 7:: దళితులను ధనవంతులుగా చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దళితబంధు కార్యక్రమం అమలుపై జిల్లా కలెక్టర్ వెంకట్రావు, అడిషనల్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

దళితుల సమగ్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని మంత్రి తెలిపారు. ప్రతిపక్షాల విమర్శలు పట్టించుకోకుండా దళితబంధును పక్కాగా అమలు చేస్తామన్నారు.

విద్య విలువ తెలుసుకో.. భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకో

రంగారెడ్డి, ఫిబ్రవరి 7: బడికి వెళ్ళి చదువుకోవాలి బాబు కూరగాయలు అమ్మవ ద్దు అంటూ.. ఓ బాలునికి చదువుల మంత్రి సబితమ్మ సూచించారు. మహేశ్వరం నియో జకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర విద్యాశాఖ మం త్రి సబితా రెడ్డి వచ్చారు.

ఈ సందర్భంగా అంగడిలో కూరగాయలు అమ్ముతూ ఓ బాలుడు కనిపించాడు. వెంటనే ఆ బాలుడి వద్దకు వెళ్లిన మంత్రి సబితా రెడ్డి బడికి వెళ్ళి చవువుకోవాలని బాలుడికి హితబోధ చేశారు.

వివరాలు తెలుసుకోగా ఎన్.డీ తాండ కు చెందిన బాలుడు కావడంతో సర్పంచ్ రాజునాయక్ కు ఫోన్ చేసి, బాలు డిని పాఠశాలకు పంపించాలని చెప్పారు. పిల్లలను పనుల్లో పెట్టకుండా చదివించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మంత్రి సూచించారు.

లతామంగేష్కర్ స్మారకార్థం పోస్టల్ స్టాంప్.. కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: గాయని లతామంగేష్కర్ స్మారకార్థం పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు రైల్వే, కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. 'ఇండియా టుడే' బడ్జెట్ రౌండ్ టేబుల్‌లో మాట్లాడుతూ ఆయనీ విషయాన్ని వెల్లడించారు. 'నైటింగేల్ ఆఫ్ ఇండియా'కు అదే సరైన గౌరవమని అన్నారు.

వివిధ రంగాలకు చెందిన ప్రముఖమైన వ్యక్తులు, ప్రకృతి విషయాలు, అందమైన, అరుదైన జంతు, వృక్షజాలం, వ్యవసాయ సంబంధ కార్యకాలాపాలు, జాతీయ, అంతర్జాతీయ అంశాలు, క్రీడలు తదితర వాటిపై తపాలా శాఖ స్మారక తపాలా బిల్లలు విడుదల చేస్తూ ఉంటుంది. ఇవి పోస్టల్ డిపాజిట్ అకౌంట్ స్కీం కింద తపాలా బిళ్లల బ్యూరో, కౌంటర్లలో లభిస్తాయి. వీటిని కొద్ది మొత్తంలోనే ముద్రిస్తారు.

ప్రకాశం జిల్లాలో తమిళనాడు పావురాల బెట్టింగ్.. నిర్వాహకులు అరెస్ట్

ఒంగోలు, ఫిబ్రవరి 7:: తమిళనాడు పావురాలు ఏపీలోని ప్రకాశం జిల్లాలో మరోసారి కలకలం సృష్టించాయి. చెన్నై నుంచి చిన్న కొత్తపల్లి మీదుగా బెట్టింగ్ పావురాల దందా కొనసాగుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. నాలుగు లారీల్లో పావురాలను తీసుకొచ్చిన బెట్టింగ్ నిర్వాహకులు.. బెట్టింగ్ నిర్వహించేందుకు పెద్ద సంఖ్యలో పావురాలను వదిలారు. విషయం తెలుసుకు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పావురాల బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇటీవల ఏపీలోని ప్రకాశం, అనంతపురం, కడప జిల్లాల్లో కాళ్లకు ట్యాగ్‌లతో వచ్చిన పావురాలు కలకలం రేపాయి. ప్రకాశం జిల్లాలో పావురాలకు దాణా వేసే ఒక వ్యక్తి పలు పావురాల కాళ్లకు చైనా భాషలో ఉన్న ట్యాగ్‌లు ఉండటం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దాంతో పోలీసులు ఆ పావురాలను పట్టుకుని విచారణ ప్రారంభించారు. ఇప్పుడు మరోసారి ప్రకాశం జిల్లా అద్దంకి మండలం చిన్న కొత్తపల్లిలో ట్యాగ్‌లు ఉన్న వందలాది పావురాలు ఒక్కసారిగా గాల్లోకి ఎగిరాయి. దీంతో ఆ ప్రాంతంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. తమిళనాడు నుంచి నాలుగు లారీల్లో పావురాలను తీసుకొచ్చిన పలువురు వ్యక్తులు.. ట్యాగ్‌లు కట్టిన వందలాది పావురాలను పంజరాల నుంచి విడిచిపెట్టారు.

కొవిడ్ తర్వాత కొత్త ప్రపంచం.. అమృత్ యుగంలోకి పయనిస్తున్నాం: పార్లమెంట్‌లో మోడీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:కొవిడ్ మహమ్మారి తర్వాత మనం కొత్త ప్రపంచం వైపు పయనిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఇవ్వాల లోక్‌సభలో ప్రధాని ప్రసంగిస్తూ.. దేశం 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటోందన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం ఒక పెద్ద మార్పును చూసింది.

ఇప్పుడు మనం జీవిస్తున్న కొత్త ప్రపంచ క్రమం కొవిడ్ -19 మహమ్మారి తర్వాత మనం ఎట్లుంటామో తెలియజేస్తుంది.. మహమ్మారి నుంచి కోలుకుని కొత్త ప్రపంచ క్రమం వైపు పయనిస్తున్నట్లు నేను స్పష్టంగా భావిస్తున్నా.. ఇది మనందరికీ ఒక మలుపు. అని ప్రధాని మోదీ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ దేశానికి స్ఫూర్తినిచ్చే అవకాశాన్ని అందించిందని ఒక దేశంగా మనం ఈ అవకాశాన్ని వదులుకోకూడదు.. మనం అమృత యుగంలోకి ప్రవేశిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

మేడారం జాతరకు 2,200 స్పెషల్ బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7:మేడారం జాతర ఫిబ్రవరి 16 నుంచి 19వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో వరంగల్ రీజియన్‌లోని పలు ప్రాంతాల నుంచి 2,200 స్పెషల్ బస్సులు నడపనున్నట్లు టీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(హైదరాబాద్, కరీంనగర్ జోన్స్) పీవీ మునిశేఖర్ సోమవారం వెల్లడించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో మూడు ప్రాంతాల నుంచి మేడారం జాతరకు 900 బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ బస్సులు ఫిబ్రవరి 13 నుంచి 20వ తేదీ వరకు భక్తులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 1968లో మేడారం జాతరకు 100 స్పెషల్ బస్సులు నడిపినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు స్పెషల్ బస్సుల సంఖ్య 3,845కు చేరిందన్నారు. ప్రత్యేక బస్సుల్లో 21 లక్షల మందిని తరలించే అవకాశం ఉందన్నారు.మేడారం జాతర వద్ద తాత్కాలిక బస్టాండ్లను ఏర్పాటు చేసినట్లు పీవీ మునిశేఖర్ తెలిపారు. ఆర్టీసీ బస్సులను మాత్రమే జాతర వద్దకు అనుమతిస్తామని, ప్రయివేటు వాహనాలను నార్లపూర్ గ్రామం వరకే అనుమతించనున్నట్లు స్పష్టం చేశారు. జాతర నేపథ్యంలో స్పెషల్ బస్సుల నిర్వహణకు 12,200 మంది ఆర్టీసీ సిబ్బందిని కేటాయించారు. ఇందులో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్స్‌తో పాటు ఇతర సిబ్బంది అందుబాటులో ఉండనున్నారు. ఎమర్జెన్సీ సేవల కింద మూడు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచనున్నారు.

కాలినడకన కలియతిరుగుతూ.. యాదాద్రిలో నిర్మాణ ఏర్పాట్లు చూసిన కేసీఆర్..

యాదాద్రి,ఫిబ్రవరి 7:రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సోమవారం 17వ సారి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. మార్చి నెల 28న యాదాద్రి ఆలయ ప్రారంభోత్సవ నేపథ్యంలో పునః నిర్మాణ పనుల పరిశీలనకు మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రికి చేరుకున్న సీఎం కేసీఆర్ ఏరియల్ వ్యూ ద్వారా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఈవో గీతా రెడ్డి స్వామి వారి ప్రసాదంను సీఎంకు అందజేశారు. అనంతరం బాలాలయంలో లక్ష్మీనారసింహుడికి సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సీఎం కేసీఆర్ కు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ పునః నిర్మాణ పనులు పూర్తికావస్తున్న ఆలయ పరిసరాలను కలియ తిరుగుతూ పనులను పరిశీలించారు.

ప్రధానాలయం, గర్భగుడిని సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా పరిశీలించారు. కాలినడకన ఆలయం చుట్టూ తిరిగి పనులను పరిశీలించారు. కళ్యాణ కట్ట , పుష్కరిణీ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించిన సీఎం కేసీఆర్ మంత్రులు, అధికారులకు పలు సూచనలు చేశారు. సుదర్శన యాగం తలపెట్టిన యాగ స్థలాన్ని 75 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నిర్వహించనున్న యాగశాల ఏర్పాట్లను పరిశీలించారు. అన్నదాన సత్రాలు, ఆర్టీసీ బస్ స్టాండ్ నిర్మాణాలను పరిశీలించారు. పుష్కరిణీలో భక్తులు మునిగి వందన కార్యక్రమాలు ఆచరించిన అనంతరం స్నానం చేసేందుకు పురుషులకు, స్త్రీలకు విడివిడిగా స్నానపు గదుల నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. వ్రత మండపాల నిర్మాణం, దీక్షాపరుల మండపాలనూ సీఎం పరిశీలించారు. అలయ నిర్మాణం తుది దశ పనులు, సుదర్శన యాగం నిర్వహణ కోసం ఏర్పాట్లపై సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

సీఎం కేసీఆర్ వెంట మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, సీఎస్ సోమేశ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగరావు, ఆర్థిక శాఖ కార్యదర్శి రామ కృష్ణారావు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి తెరాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ రెడ్డి తదితరులున్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ ఎంపీటీసీ

నిజామాబాద్, ఫిబ్రవరి 7:జిల్లాలో టీఆర్ఎ

లతా దీదీకి అవ్విదా

(ప్రముఖ గాయని లతా మంగేష్కర్ తుది శ్వాస విడిచిన వేళ అక్షరాంజలి)

లతా దీదీ ఆఖరి శ్వాస భరత జాతిని కన్నీరు పెట్టించింది. 'భారత గానకోకిల' (నైటింగేల్ ఆఫ్ ఇండియా) 'మెలోడి క్వీన్'గా భారతీయుల మనసులు గెలిచిన అమృత గాత్రం మూగబోయింది. దేశ సినీ పరిశ్రమ పాట కన్నీరు పెట్టింది. అమృతం పంచిన స్వరరాగసుధ స్వర్గానికి పయనమైంది, బహుశా దేవతలకు తన తీయ్యని పాటల విందులు ఇవ్వాడానికి కాబోలు. సినీ నేపథ్య గానం నిశ్శబ్దం అయి పోయింది. సినీ సంగీత స్వర్ణయుగం ముగిసింది. 13 – ఏళ్ల చిరుప్రాయంలోనే తన అమృత గళంలోంచి రాగాల ఊటను వెలువరించిన గానకోకిల లతా మంగేష్కర్ గత 7 – దశాబ్దాలుగా 36 – దేశ విదేశీ భాషల్లో 50,000లకు పైగా పాటలను పాడి సంగీత ప్రియులు, పండితపామరుల మనసు దోచుకున్నారు. భాష రాకపోయినా ఆమె పాట పాడని, వినని భారతీయుడు/విశ్వ సంగీత ప్రియుడు లేడు. 28 సెప్టెంబర్ 1929న ఇండోర్–యంపీలో సేవంతి (సుధామతి) – దీనానాథ్ మంగేష్కర్ దంపతులకు జన్మించి హెమా మంగేష్కర్ పేరును తరువాత లతా మంగేష్కర్‌గా మార్చుకొని సినీ గాయని, సంగీత దర్శకురాలు, నిర్మాత, రాజ్యసభ యంపీగా అసమాన్య సేవలను అందించారు. తన 5వ ఏటనే తండ్రి నుండి శాస్త్రీయ సంగీతం, అమ్మమ్మ నుంచి మరాఠీ జానపద/భక్తి గీతాలు నేర్చుకొని పాడడం ప్రారంభించారు. సోదరీమణులు మీనా, ఆశ, ఉషలతో పాటు సోదరుడు హృదయనాథ్‌లు కూడా ప్రముఖ గాయకులుగా, సంగీతకారులుగా కీర్తిని ఆర్జించడం మనకు తెలుసు.

పాటల ప్రస్థానం:

1942లో లతా మంగేష్కర్ తన 13వ ఏటనే తండ్రిని కోల్పోయిన పిదప మాస్టర్ వినాయక్ శిష్యరికంలో సినీ గాయనిగా మరాఠీ 'కితీ హసల్' చిత్రంలో పాటల ప్రస్థానం ప్రారంభించారు. హిందీ సినీగాయనిగా 1943లో పాడడంతో మరాఠీతో పాటు ఇతర భాషల్లో వేల పాటలు పాడి శ్రోతల మన్ననలు పొందారు. 1945లో బొంబాయికి మకాం మార్చిన లతా మంగేష్ ఉస్తాద్ అమన్ అలీ ఖాన్ వద్ద హిందూస్తానీ సంగీతాన్ని నేర్చుకోవడం ప్రారంభించారు. గురువు వినాయక్ మరణం తరువాత 1948లో గులామ్ హైదర్ వద్ద శిశు్యరాలిగా చేరి 'మజ్‌బూర్', 'మహల్' సినిమాల్లో పాటలతో తొలి సారి గాయనిగా నిరూపించుకొని ఖ్యాతిని గడించారు.

1950ల్లో తరానా, హీర్, బారీ బెహన్, మీనా బజార్, ఆధీ రాత్, చోటి బాబీ, అఫ్సానా, ఆంసూ, దీదర్, బైజూ బావ్రా, అమర్, మదర్ ఇండియా, బర్సాత్, శ్రీ 420, చోరీ చోరీ, దేవదాస్, అనార్కలీ, ఆజాద్, అమర్‌దీప్, పాకెట్‌మార్, అదాలత్, జైలర్ లాంటి సినిమాల్లో తన గాత్ర పటిమను అసమాన ప్రతిభతో రుజువు చేసుకున్నారు. 1960ల్లో మొగుల్–ఈ–ఆజామ్, చోటే నవాబ్, బూత్ బంగ్లా, అభిలాష, బహారోంకే సప్నే, అన్పద్, ఓ కౌన్ థీ, మేరా సాయా, చిరాగ్, మిలన్, అనిత, మేరే హమ్దర్ద్ మేరే దోస్త్, ఇంథఖామ్, దో రాస్తే లాంటి హిందీ సినిమాలతో పాటు మరాఠీ, కన్నడ, బెంగాలీ భాషల్లో పాటలు పాడడం ప్రారంభించారు. ఇండో–చైనా యుద్ధ సమయంలో 27 జనవరి 1963న కవి ప్రదీప్ రచించి, రామచంద్ర సంగీత దర్శకత్వం వహించిన 'హై మేరె వతన్ కే లోగోం' అంటూ దేశభక్తి గీతం పాడి నాటి ప్రధాని నెహ్రూతో పాటు ఇతర శ్రోతలను నేటికీ కన్నీళ్ళు పెట్టిస్తూనే ఉన్నారు.

1970ల్లో పాకీజా, ప్రేమ్ పుజారీ, అభిమాన్, దస్తక్, మౌసం, లైలా మజ్నూ, అమర్ ప్రేమ్, కటీ పతంగ్, ఆంధీ, పరిచయ్, కోరా కాగజ్, సత్యం శివం సుందరం, రూడాలీ లాంటి సినిమాల్లో చక్కటి సంగీత భరిత పాటలు పాడారు. 1980ల్లో సిల్సిలా, ఫాస్లే, విజయ్, చాంద్నీ, రామ్ లక్ష్మన్, బేజుబా, మైనే ప్యార్ కియా, కర్జ్, ఏక్ దూజే కె లియే, ప్రేమ్ రోగ్, హీరో, రామ్ తేరి గంగా మైలీ, నాగినీ, సంజోగ్, ఆనంద్, సత్య లాంటి అనేక చలన చిత్రాల్లో గాత్రదానం చేశారు. 1990ల్లో లమ్హే, ధర్, దిల్ వాలె దుల్హనియా లేజాయేంగే, దిల్ తో పాగల్ హై, మెహబత్తే, వీర్ జారా, హం ఆప్‌కే హై కౌన్, లవ్‌కుశ్, దిల్ సే, పుకార్, లగాన్, రంగ్ దే బసంతీ, 1942– ఏ లౌవ్ స్టోరీ లాంటి సినిమాల్లో పాటామయతం పంచారు. 2000–22 మధ్య లజ్జా, బేవఫా, జైల్ లాంటి సినిమాల్లో పాటలతో పాటు సాద్గీ ఆల్బమ్, గజల్స్, సర్‌హదే, భజన్స్ లాంటి ఆల్బమ్స్‌ను పలు భాషల్లో తీసుకువచ్చారు.

'సంతానం', 'ఆఖరి పోరాటం' తెలుగు సినిమాల్లో గాత్రదానం చేసిన లతా దీదీ తెలుగు హృదయాలను కూడా చూరగొన్నారు. పలు మరాఠీ సినిమాలకు సంగీత దర్శకురాలిగా, నాలుగు సినిమాలకు నిర్మాతగా సేవలు కూడా అందించారు. పలు దేశ విదేశీ భాషల్లో 27,000లకు పైగా సినిమాల్లో 50,000లకు పైగా పాటలు పాడిన లతా దీదీ ఇంటింటి పాటల వెలుగై, ప్రతి నోట రాగమై పది కాలాల పాటు సుస్థిరంగా మనగొంతుల్లోనే ఉంటారు.

పులకించిన ఆవార్డుల పంట ః

భారతీయ సినీ సామ్రాజ్యంలో సుస్థిర స్థానం సంపాదించుకున్న లతా మంగేష్కర్‌ను పలు ఆవార్డులు వరించి మురిసి పోయాయి. భారత అత్యున్నత పౌర పురస్కారం 'భారత రత్న'తో (2001) పాటు పద్మ విభూషన్ (1969), జీ సినీ జీవిత సాఫల్య పురస్కారం (1999), దాదా సాహెబ్ ఫాల్కే ఆవార్డు(1989), మహారాష్ట్ర భూషన్ ఆవార్డు (1997), యంటీఆర్ నేషనల్ ఆవార్డు (1999), ఏయన్ఆర్ నేషనల్ ఆవార్డు (2009), బెంగాలీ ఫిలిమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆవార్డు, ఫిలిం ఫేర్ ఉత్తమ గాయని ఆవార్డులు, ఫిలిమ్‌ఫేర్ జీవితసాఫల్య పురస్కారం (1993), ఫిలిం ఫేర్ ప్రత్యేక అవార్డులు (1994, 2004), ఫ్రెంచ్ లేజియన్ ఆఫ్ ఆనర్ (2009), యంపీ ప్రభుత్వ ఆవార్డు (1992), అవుట్‌లుక్ 10 మంది అత్యుత్తమ వ్యక్తుల జాబితాలో చోటు(2021), సంగీత నాటక అకాడమీ/ఇందిరా కళా సంగీత విశ్వవిద్యాలయం/శివాజీ యూనివర్సిటీల గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. యస్ డి బర్మన్ మాట్లాడుతూ నాకు హార్మోనియం, లతా గొంతును ఇవ్వండి, మీకు సంగీత విందు వడ్డిస్తానని చెప్పిన మాటలు అక్షర సత్యాలు, లతా దీదీ అద్వితీయ ప్రతిభా పాటవాలు.

కోవిడ్–19 సోకిన 92– ఏండ్ల లతా మంగేష్కర్ ముంబాయిలోని బ్రీచ్ తాండా ఆసుపత్రిలో చేరి 28 రోజుల పాటు మృత్యువుతో పోరాడి, బహు అవయవ లోపంతో 06 ఫిబ్రవరి 2022న ఉదయం 8:12న తుది శ్వాస విడిచారు. తన పార్థివ దేహానికి శివాజీ పార్క్‌లో అంత్యక్రియలు పూర్తి చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులు సంతాప దినాలుగా ప్రకటించి, పాటించడం సముచితం, కనీస కర్తవ్యం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఒమిక్రాన్ నుంచి కోలుకున్నా వెంటాడుతున్న పోస్ట్ కొవిడ్ సమస్యలు : కార్డియాలజీ వైద్య నిపుణులు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:కరోనా ఒమిక్రాన్ సోకినా తీవ్ర అనారోగ్యం బారిన పడలేదని, ఆసుపత్రికి వెళ్లకుండానే వైరస్ నుంచి బయటపడ్డామన్న సంతోషం బాధితుల్లో ఎక్కువ రోజులు మిగలడం లేదు. ఒమిక్రాన్ నుంచి కోలుకున్న తర్వాత చాలా మంది పోస్టు కొవిడ్ సమస్యలు తలెత్తుతున్నాయి. చాలా మంది గుండెలో నొప్పి, మంట, నీరసం, కండరాల నొప్పి, గ్యాస్ ట్రబుల్, చిరాకు, అలసట , ఒంటి నొప్పులతో బాధపడుతున్నారు. ఒమిక్రాన్ నుంచి కోలుకున్న వారిలో ఇప్పుడు గుండె సంబంధిత రుగ్మతలు ఎక్కువగా కనిపిస్తుండడంపై వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొవిడ్ నుంచి కోలుకున్న చాలా మందిలో గుండె కండరాల అనారోగ్యం తలెత్తుతున్నట్లు నిపుణులు గుర్తించారు. చాలా మంది కొవిడ్ బాధితులు గుండె సంబంధిత వ్యాధులతో ఆసుపత్రికి రావడం రెండు, మూడు వారాల్లో పెరిగి పోయిందని అపోలో, కామినేని, కిమ్స్ ఆసుపత్రుల్లోని కార్డియాలజీ విభాగాలు చెబుతున్నాయి.

కరోనా మొదటి, సెకండ్ వేవ్‌లలో వైరస్ నుంచి కోలుకున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధులతోనే కన్ను మూసినట్లు రికార్డులు చెబుతున్నాయి. చాలా మంది ఒమిక్రాన్ బాధితుల్లో గుండెలో రక్తం గడ్డ కట్టుకుపోవడం, గుండె దడ, శ్వాస తీసుకోలేకపోవడం తదితర సమస్యలను గుర్తించారు. ఈ సమస్యల కారణంగా చాలా మంది బాధితుల్లో హార్ట్ ఎటాక్ ముప్పు సంభవిస్తోంది. గుండె రక్త నాళాలు చిట్లి పోవడం కూడా కొందరిలో గుర్తించామని ఢిల్లి ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం చెబుతోంది. మొత్తంగా ఒమిక్రాన్ నుంచి కోలుకున్న వారిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, చెస్ట్ పెయిన్, నీరసం వంటి అనారోగ్య లక్షణాలు కామన్‌గా కనిపిస్తున్నాయి. మరికొంత మందిలో బీపీ లెవల్ పడిపోవడం, గ్యాస్ట్రో ఎంట్రాలజీ సమస్యలు, షుగర్ స్థాయిలు పెరగిపోతున్నట్లు గుర్తించినట్లు ఎల్‌బీ నగర్‌లోని కామినేని ఆసుపత్రి కార్డియాలజీస్టు డా.సాగర్ తెలిపారు. పోస్ట్ కొవిడ్ సమస్యలతో బీపీ, షుగర్ పెరిగిపోవడం కారణంగా గుండె పనితీరు తీవ్రంగా మందగిస్తూ హార్ట్ ఎటాక్ ముప్పును దగ్గర చేస్తోంది..

ఈ పరిస్థితుల్లో కరోనా నుంచి కోలుకున్న 60–90 రోజుల తర్వాతే సాధారణ జీవితంలో మాదిరిగా పనులను మొదలుపెట్టాలని, మరీ ముఖ్యంగా రోజువారీ వ్యాయామం నెల తర్వాతే ప్రారంభించాలని, ఎక్కువ స్ట్రెయిన్ అయ్యే వ్యాయామాలు చేయకపోవడమే మంచిదని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒమిక్రాన్ నుంచి కోలుకున్న వారు పండ్లు, కూరగాయలు, అన్నిరకాల ధాన్యాలను ఆహారం తీసుకోవాలని డబ్ల్యూహెచ్‌వో సూచిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఒమిక్రాన్ నుంచి కోలుకున్న రెండు, మూడు నెలల తర్వాతే కఠినమైన వ్యాయామాలు చేయాలని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో ఆర్.నారాయణ మూర్తి భేటీ

అమరావతి, ఫిబ్రవరి 7: నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి సోమవారం విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్వీయ దర్శకత్వంలో నిర్మించి తెరకెక్కించిన 'రైతన్' చిత్రం మార్చి నెలలో విడుదల కానున్న నేపథ్యంలో సినిమాను చూడాలని అయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర వ్యవసాయ చట్టాలతో రైతులు ఏ విధంగా నష్టపోతున్నారో తెలిపేలా చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఆర్ నారాయణమూర్తి తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం రైతుకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కమిటీ సిఫార్స్ లను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం వాటికి చట్టబద్ధత కల్పించిన రోజు రైతు రాజుగా నిలుస్తాడని ఆర్. నారాయణమూర్తి తెలిపారు. సమాజంలో మార్పుకోసం, సామాజిక న్యాయం కోసం అనుక్షణం తపిస్తూ సినిమాలు తీస్తున్న ఆర్.నారాయణమూర్తి అంటే ప్రత్యేక అభిమానమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రజాచైతన్యం కోసం, పెట్టుబడి, భూస్వామ్య వ్యవస్థల రద్దు కోసం ఆర్.నారాయణమూర్తి తీసిన ఎన్నో విప్లవాత్మక చిత్రాలు విజయవంతమై ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు.

రైతులను కూలీలుగా మార్చే కేంద్ర చట్టాలను రద్దు చేయాలని నటుడు నారాయణమూర్తి తీసిన రైతన్న సినిమాను సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. రైతుల ముంగిటకే వ్యవసాయ పథకాలను తీసుకురావడమే కాకుండా రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఉచిత పంటల బీమా పథకం, రాయితీ విత్తనాలు, పురుగుమందులు, యాంత్రీకీకరణ పరికరాలు వంటి సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం రైతులను ఆదుకుంటోందని చెప్పుకొచ్చారు. రైతులు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఈ ప్రభుత్వం వారిలో ఆత్మవిశ్వాసం నింపుతోందన్నారు. అటువంటి రైతన్నలకు లాభం కలిగించే విధంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని రైతు సోదరులతో కలిసి చూస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

100 కొత్త సైనిక్ పాఠశాలల్లో ప్రవేశం కోరుకునే విద్యార్థుల కోసం ఈ-కౌన్సెలింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక్ పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు సాగుతున్న సైనిక్ స్కూల్ సొసైటీ (ఎస్ఎస్ఎస్) ఈ–కౌన్సెలింగ్ నిర్వహణ కోసం ఆటోమేటెడ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసే ప్రక్రియలో ఉంది. సైనిక్ స్కూల్స్‌లో అడ్మిషన్ కోసం ఈ–కౌన్సెలింగ్ మొదటిసారిగా ప్రవేశపెట్టబడింది. సైనిక్ స్కూల్ పాఠ్యాంశాలను అనుసరించడంతోపాటు జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా దేశవ్యాప్తంగా విద్యార్థులకు అవకాశం కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఏర్పాటు చేయబడుతున్న కొత్త పాఠశాలలకు ఇది వర్తిస్తుంది.

సైనిక్ స్కూల్స్ సొసైటీ (ఎస్ఎస్ఎస్) సమయపాలనతో పాటు ఈ–కౌన్సెలింగ్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవసరమైన విద్యార్థులకు విస్తృతంగా ప్రచారం చేస్తుంది. ఈ–మెయిల్ లేదా మొబైల్ నంబర్‌ల ద్వారా ఎప్పటికప్పుడు ఎస్ఎస్ఎస్ నిర్దేశించిన విధంగా అర్హత మార్కుల కంటే ఎక్కువ సాధించే వ్యక్తిగత దరఖాస్తుదారు విద్యార్థులకు లింక్ పంపబడుతుంది. అదే సమయంలో కొత్త సైనిక్ పాఠశాలలు కేటగిరీ మరియు లింగాల వారీగా సమాచారంతో పాటు ఖాళీల సంఖ్యను అందించడానికి తగిన యాక్సెస్ హక్కులు అందించబడతాయి.

విద్యార్థులు www.sainikschool.ncog.gov.in వెబ్ పోర్టల్‌లో అందించిన లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని మరియు వారి వివరాలను ధృవీకరించాలని కోరబడుతుంది. విద్యార్థులు 10 పాఠశాలలను ఎంపికగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. తదనంతరం, విద్యార్థులకు పాఠశాలల కేటాయింపు వారి ర్యాంక్ మరియు పాఠశాలల ఎంపిక ఆధారంగా సిస్టమ్ ద్వారా నిర్వహించ బడుతుంది మరియు ఈ–కౌన్సెలింగ్ పోర్టల్ ద్వారా ఫలితాలు ప్రకటించబడతాయి. దరఖాస్తు చేసుకునే విద్యార్థి కేటాయింపును అంగీకరించాలి లేదా రౌండ్–ఎఎ కౌన్సెలింగ్ కోసం పరిగణించవలసిన ఎంపికను సూచించాలి లేదా తదుపరి పరిశీలనకు ఆమోదించబడరు. వారి ఎంపికలను ఆమోదించిన/లాక్ చేసిన విద్యార్థులకు భౌతిక ధృవీకరణ తేదీలు తెలియజేయబడతాయి.

విద్యార్థుల భౌతిక ధృవీకరణ తర్వాత వారి డేటాబేస్‌లలో అవసరమైన అప్‌డేట్ కోసం వారి ఎంపికలలో లాక్ చేయబడిన విద్యార్థుల జాబితా నిజసమయ ప్రాతిపదిక న కొత్త సైనిక్ పాఠశాలలకు కనిపిస్తుంది. అంతేకాకుండా, నిర్దిష్ట తేదీ డ సమయం తర్వాత సీట్లు భర్తీ చేయబడవు. రౌండ్–ఎ కౌన్సెలింగ్ రౌండ్–ఎఎ ద్వారా పూరించబ డుతుంది. రౌండ్–ఎలో సీట్లను అంగీకరిం చని/అలాట్ చేయని విద్యార్థులు ఈ–కౌన్సెలి ంగ్ యొక్క రౌండ్–ఎఎలో మిగిలిన సీట్లను ఎంచుకునే అవకాశం ఉంటుంది.

ప్రయోజనాలు

ఈ–కౌన్సెలింగ్ కోసం ఈ ఆటోమేటెడ్ సిస్టమ్ అడ్మిషన్ ప్రక్రియలో పూర్తి పారదర్శకతను నిర్ధారిస్తుంది. ఇది పాఠశాలలు, విద్యార్థులు మరియు అడ్మినిస్ట్రేటివ్ అథారిటీకి తక్కువ ఖర్చుతో కూడుకున్నది మరియు యూజర్ ఫ్రెండ్లీగా ఉంటుంది. ఇది మొత్తం ప్రక్రియ యొక్క నిజ–సమయ పర్యవేక్షణ కోసం యాక్సెస్‌ను అందిస్తుంది మరియు ప్రతి దశలో అవసరమైన చర్యను అందిస్తుంది.

రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో "చాదర్" సమర్పించిన కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ 810వ ఉర్సు సందర్భంగా రాజస్థాన్ లోని అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తరపున కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ ఈరోజు "చాదర్" సమర్పించారు. వార్షిక ఉర్సు సందర్భంగా భారతదేశంతో పాటు విదేశాల్లో ఉన్న ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ అనుచరులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అందజేసిన శుభాకాంక్షల సందేశాన్ని శ్రీ నఖ్వీ చదివి, వినిపించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన సందేశంలో, "ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ 810వ ఉర్సు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులకు అభినందనలు, హృదయపూర్వక శుభాకాంక్షలు. అజ్మీర్ షరీఫ్ కు "చాదర్" అందించడం ద్వారా, యావత్ ప్రపంచానికి మానవత్వం యొక్క సందేశాన్ని అందించిన గొప్ప సూఫీ సాధువుకు నేను నివాళులర్పిస్తున్నాను. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గుర్తింపు. దేశంలోని వివిధ వర్గాలు, సంఘాలు, విశ్వాసాల సామరస్యపూర్వక సహజీవనం మన బలం." అని పేర్కొన్నారు.

శ్రీ నరేంద్ర మోదీ తన సందేశంలో, ''వివిధ కాలాలలో దేశంలోని సామాజిక–సాంస్కృతిక నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో గొప్ప సాధువులు, మహాత్ములు, పీర్, ఫకీర్లు కీలక పాత్ర పోషించారు. ఈ మహిమాన్వితమైన సంప్రదాయంలో, సమాజానికి ప్రేమ, సామరస్య సందేశాన్ని అందించిన ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ పేరును పూర్తి గౌరవం, పూజ్య భావంతో స్వీకరిస్తారు." అని తెలియజేస్తారు.

ప్రధానమంత్రి తన సందేశంలో, "గరీబ్ నవాజ్ యొక్క తత్వశాస్త్రం, సూత్రాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఉర్సు భక్తుల విశ్వాసాన్ని మరింత దృఢపరుస్తుంది. ఈ నమ్మకంతో, దర్గా అజ్మీర్ షరీఫ్ లో ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ వార్షిక ఉర్సు సందర్భంగా, దేశం యొక్క ఆనందం మరియు శ్రేయస్సు కోసం నేను ప్రార్థిస్తున్నాను." అని కూడా పేర్కొన్నారు.

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రధానమంత్రి అందించిన "చాదర్" ను హృదయపూర్వకంగా స్వాగతించారు.

ఈ సందర్భంగా శ్రీ నఖ్వీ మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తత్వశాస్త్రం, దృక్పథంతో పాటు; సూఫీ–సాధువుల సంస్కృతి, సమ్మిళిత సాధికారతకు ఆయన నిబద్ధత భారతదేశాన్ని "విశ్వ గురువు"గా మార్చడానికి "సమర్థవంతమైన మంత్రం" అని, పేర్కొన్నారు. ఈ రోజు ప్రపంచం మొత్తం శ్రీ మోదీ వైపు ఆశ, విశ్వాసంతో ఒక "శాంతి జ్యోతి"గా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇది ఈ సూఫీ సాధువుల ఆశీర్వాదం తో పాటు, శ్రీ మోదీకి సమాజం యొక్క మద్దతు ఫలితం.

మతపరమైన మరియు సామాజిక సామరస్యానికి నిబద్ధతను బలోపేతం చేయడానికి ఘరీబ్ నవాజ్ జీవితం మనకు స్ఫూర్తినిస్తుందని శ్రీ నఖ్వీ పేర్కొన్నారు. సమాజంలో చీలికలు, విభేదాలు సృష్టించే కుట్రలో నిమగ్నమైన శక్తులను ఈ ఐక్యత ఓడించగలదు. ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ బోధనలు ప్రపంచవ్యాప్తంగా శాంతి, భారతదేశ సంస్కృతి, నిబద్ధత యొక్క ప్రభావవంతమైన సందేశం.

ప్రభుత్వ కార్యాలయాల పునఃప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:రేపటి నుంచి పూర్తి హాజరుతో ప్రభుత్వ కార్యాలయాల పునఃప్రారంభం అవుతాయని కేంద్ర శాస్త్ర సాంకేతిక,భూగర్భ శాస్త్రం, సిబ్బంది వ్యవహారాలు , ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ (స్వతంత్ర బాధ్యత) మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు. ఎటువంటి మినహాయింపు లేకుండా అన్ని స్థాయిల్లో ఉద్యోగులు 2022 ఫిబ్రవరి 7 నుంచి కార్యాలయాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. దేశంలో కోవిడ్ మహమ్మారి పరిస్థితిని ఈరోజు సాయంకాలం సమీక్షించిన అనంతరం డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రభుత్వ కార్యాలయాలకు సిబ్బంది హాజరుపై కీలక ప్రకటన చేశారు. దేశంలో కరోనా కేసుల సంఖ్యతో పాటు పాజిటివిటీ రేటు తగ్గుతున్నదని దీనితో ఎటువంటి మినహాయింపులు లేకుండా ఫిబ్రవరి 7 నుంచి పూర్తి స్థాయిలో హాజరు అయ్యేలా నిర్ణయం తీసుకున్నామని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

అయితే, విధులకు హాజరయ్యే సిబ్బంది ఎల్లవేళలా మాస్కులు ధరించి, కోవిడ్ అనుగుణ ప్రవర్తనతో పని చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగ అధిపతులను ఆదేశించామని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

50% హాజరుతో కార్యాలయాలు ఫిబ్రవరి 15 వరకు పనిచేయాలని ఆదేశిస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వుల స్థానంలో ఈ ఉత్తర్వులు అమలు లోకి వస్తాయి. తాజా పరిస్థితిపై సంబంధిత వర్గాల నుంచి సేకరించిన సమాచారం, సమీక్ష తర్వాత సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులను సవరిస్తూ కార్యాలయ ఉత్తర్వులను విడుదల చేసింది. దీని ప్రకారం 2022 ఫిబ్రవరి 7 నుంచి అన్ని స్థాయిల సిబ్బంది ఎటువంటి మినహాయింపు లేకుండా కార్యాలయాలకు హాజరు కావలసి ఉంటుంది. ఇకపై సిబ్బందికి "వర్క్ ఫ్రమ్ హోమ్" ఎంపిక ఉండదు.

సిబ్బంది హాజరుకు సంబంధించి సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ మంత్రిత్వ శాఖ 2022 జనవరి 3 న కార్యాలయ మెమో ద్వారా మార్గదర్శకాలను జారీ చేసింది. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వీటిలో మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

50% హాజరుతో ఫిబ్రవరి 15 వరకు కార్యాలయాలు పనిచేయాలని మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అండర్ సెక్రటరీ స్థాయి వరకు మొత్తం ఎబ్బందిలో 50% మంది కార్యాలయాలకు హాజరు కావాలని, మిగిలిన 50% మంది ఇళ్ల నుంచి విధులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది. ఇంతేకాకుండా, అంగ వైకల్యం కలిగిన సిబ్బంది, గర్భిణులు విధులకు హాజరు కాకుండా మినహాయింపు ఇవ్వడం జరిగింది. అయితే, వీరంతా కార్యాలయ పనివేళల్లో టెలిఫోన్ ఇతర వ్యవస్థల ద్వారా అందుబాటులో ఉండాలని కూడా ఆదేశాలు గతంలో జారీ అయ్యాయి.

కోవిడ్ బారిన పడిన, పాజిటివ్ వచ్చి ఇళ్ల నుంచి పనిచేస్తున్న సిబ్బందితో డాక్టర్ జితేంద్ర సింగ్ గత నెలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మంత్రి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు.

అయితే, పరిస్థితులు మెరుగు పడడంతో గతంలో జారీ చేసిన ఉత్తర్వులను సిబ్బంది వ్యవహారాలు, శిక్షణ మంత్రిత్వ శాఖ ఉపసంహరించుకుని తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 15 వరకు 50% సిబ్బందితో కార్యాలయాలు పనిచేయాలని ఆదేశిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసిన మంత్రిత్వ శాఖ 2022 ఫిబ్రవరి 7 నుంచి ఎటువంటి మినహాయింపులు లేకుండా అన్ని స్థాయిల్లో ఉద్యోగులు పూర్తిగా విధులకు హాజరు కావాలని ఆదేశిస్తూ సవరించిన ఉత్తర్వులను విడుదల చేసింది.

రాహుల్ గాంధీ కారు పైకి జెండా విసిరిన యువకుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:జనవరి 5న పంజాబ్ ఫిరోజ్‌పుర్‌లో ర్యాలీ హాజరయ్యేందుకు వెళ్లిన ప్రధాని మోదీ పర్యటనలోనూ భద్రతా లోపం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆయన కాన్వాయ్ వెళ్లే రోడ్డును నిరసనకారులు దిగ్భంధించారు. దీంతో 20 నిమిషాల పాటు మోదీ కారులోనే ఉండిపోయారు. అనంతరం ర్యాలీకి వెళ్లకుండా ఢిల్లీకి తిరుగుముఖం పట్టారు.

అయితే తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపం కనిపించింది. ఈ పర్యటనలో భద్రతా లోపం అధికారులను షాక్?కు గురిచేసింది. రాహుల్ గాంధీ ప్రయాణిస్తున్న కారుపైకి ఓ యువకుడు జెండా విసిరేశాడు. ఆదివారం పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు రాహుల్ లుధియానా వెళ్లే సమయంలో ఈ ఘటన జరిగింది. రాహుల్ హల్వారా నుంచి లుధియానాలో హయత్ రిజెన్సీ హోటల్?కు వెళ్లే క్రమంలో హర్నిలా రిసార్ట్ చేరుకున్నారు. ఆ సమయంలో కాంగ్రెస్? శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. దీంతో కారు అద్దాలు తీసి ర

దొంగ మతబోధకుల పట్ల అప్రమత్తంగా ఉండండి: వాసిరెడ్డి పద్మ

అమరావతి, ఫిబ్రవరి 7:సమాజంలో కొంతమంది చీడపురుగులు దొంగ పాస్టర్లుగా, స్వాములుగా యథేచ్ఛగా తిరుగుతున్నారని? అటువంటి కీచక మతబోధకుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ పిలుపునిచ్చారు. పాయకరావుపేటలో పాస్టర్ ముసుగులో మహిళలను లైంగికవేధింపులకు గురిచేసిన ఘటనపై వాసిరెడ్డి పద్మ సోమవారం తీవ్రంగా స్పందించారు. పాయకరావుపేట ఎమ్మెల్యే, ఎస్పీలతో ఆమె ఫోన్ లో మాట్లాడారు. కఠిన శిక్షలతో దొంగ మత గురువులకు బుద్ధిచెప్పాలని ఆదేశించారు. ఈమేరకు విశాఖపట్నం ఎస్పీకి మహిళా కమిషన్ నుంచి అధికారికంగా లేఖ పంపామన్నారు. ప్రేమస్వరూపి మందిరం బందీ నుంచి విముక్తి పొందిన బాధితుల కౌన్సిలింగ్ నకు ఆమె ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పాయకరావుపేట దొంగ పాస్టర్ కీచకపర్వం ఘటన తనను ఎంతగానో కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది మతబోధకుల ముసుగులో మహిళలను లోబరుచుకునే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆమె మండిపడ్డారు. వీరి మాటల చాటున ఉన్న మర్మాన్ని మహిళలు పసిగట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పోలీసులు కఠినంగా శిక్షించేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని ఆమె ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

రిజిస్టర్డ్ నంబర్ లేకపోయినా ఆధార్ పీవీసీ కార్డు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:: రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ లేకపోయినా ఆధార్ పాలీవినైల్ క్లోరైడ్(పీవీసీ) కార్డులకు ఆర్డర్ చేయవచ్చని యూఐడీఏఐ తాజాగా ప్రకటించింది. ఏ మొబైల్ నంబర్‌తో అయినా పీవీసీ కార్డు కోసం దరఖాస్తు చేయవచ్చని పేర్కొన్నది. అంతే కాకుండా ఒకే ఫోన్ నంబర్‌తో కుటుంబం మొత్తానికి పీవీసీ కార్డుల కోసం ఆర్డర్ చేసుకోవచ్చని తెలిపింది.

పీవీసీ కార్డు కోసం దరఖాస్తు ఇలా

1. ఆధార్ అధికారిక వెబ్‌సైట్ www.uidai. gov.in లేదా www.resident. uidai.gov.in.Ü" ఓపెన్ చేయాలి.
2. ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి.
3. మొబైల్ నంబర్ ఎంటర్ చేయాలి. టైమ్ బేస్డ్ వన్ టైమ్ పాస్‌వర్డ్(టీవోటీపీ)పై క్లిక్ చేయాలి. మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసి సెక్యూరిటీ వెరిఫికేషన్ ప్రాసెస్‌ను పూర్తి చేయాలి.
4. ఆధార్ వివరాలను సరిచూసుకొని ధ్రువీకరించుకోవాలి. తర్వాత ప్రింటింగ్‌కు ఆర్డర్ ఇవ్వాలి. ఒక్కో కార్డు ప్రింటింగ్‌కు రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.

అత్యవసర కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా చేసిన పేస్ హాస్పిటల్స్ బృందం

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఇటీవలనే ఆరు నెలల కిత్రం ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఓ మాతృమూర్తి అక్యూట్ హెపాటిక్ ఫెయిల్యూర్ (తీవ్రమైన కాలేయ సంబంధిత వైఫల్యం) కామెర్లతో నెల రోజులుగా బాధపడుతున్నారు. తొలుత అనారోగ్యంగా ఉండటంతో పాటుగా వైరల్ హెపటైటిస్ కూడా రావడంతో ఆమె స్థానికంగా 10 రోజుల పాటు మందులు వాడారు. ఇదే ఆమె ప్రాణాపాయంలో పడటానికి కారణమైంది. స్థానికంగా మందులను తీసుకోవడంతో ఆమె వైద్య పరిస్థితి మరింత దిగజారింది. కామెర్లు మరింతగా ముదిరిపోయాయి. ఇది ఏకంగా 30ఎంజీ%కు చేరింది. కామెర్లు తీవ్రం కావడంతో ఆమె కోమాలోకి చేరిపోవడంతో పాటుగా తరచుగా మూర్ఛ రావడం జరిగింది. దీనితో ఆమెను వెంటిలేటర్‌పై పెట్టారు. ఆమె కాలేయం విఫలం కావడంతో పాటుగా ఆమె రక్తంలో ప్లేట్‌లెట్‌లు కూడా పడిపోయాయి మరియు రక్తం గడ్డకట్టడంలో కూడా సమస్యలను ఎదుర్కొంటుంది. ఇలాంటి స్థితిలో ఆమెను పేస్ హాస్పిటల్‌కు అత్యవసరంగా కాలేయ మార్పిడి కోసం తీసుకువచ్చారు.

"ఇది అత్యంత క్లిష్టమైన మరియు సవాల్‌తో కూడిన స్థితి. తీవ్రమైన కాలేయ వైఫల్యంతో పాటుగా ఇన్‌ఫెక్షన్, మూర్ఛ సమస్య కూడా ఆమెకు ఉంది. గ్రేడ్ 4 కోమాలో ఉండటంతో పాటుగా అత్యధిక బైలిరుబిన్ కూడా కలిగి ఉన్నారు. నిమిషం నిమిషానికి ఆమె పరిస్థితి మారిపోవచ్చు మరియు కాలేయ మార్పిడి తరువాత కూడా మృత్యువాత పడేందుకు 50%కు పైగా అవకాశాలున్నాయి" అని డాక్టర్ గోవింద్ వర్మ, చీఫ్ హెపటాలజిస్ట్ అన్నారు. ఆయనే మాట్లాడుతూ "ఈ రోగిని జీవన్‌దాన్‌లో సూపర్ అర్జెంట్ విభాగంలో నమోదు చేయడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు ఆమెకు మ్యాచ్ అయ్యే కాలేయం లభ్యం కాలేదు. రోగి పరిస్థితి మరింతగా దిగజారుతుండటంతో జీవించి ఉన్న వ్యక్తి కాలేయ మార్పిడి చేయాలని నిర్ణయించాము" అని అన్నారు.

హైదరాబాద్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ' వద్ద తమ మూడ చక్రాల ఈవీలను అందుబాటులో ఉంచిన ఈటీఓ మోటర్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 05,2022: భారతదేశంలో విద్యుత్ మొబిలటీ మరియు సేవలలో అగ్రగామి ఈటీఓ మోటర్స్ మరో కీర్తి కిరీటంలో మరో కలికితురాయిని జోడిస్తూ తమ అత్యాధునిక ట్రైలక్స్ శ్రేణి మూడు చక్రాల విద్యుత్ వాహనాలను గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించిన రామానుజాచార్య యొక్క స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ(సమతా మూర్తి విగ్రహం) ఆవిష్కరణ కార్యక్రమం వద్ద అందుబాటులో ఉంచింది. అత్యంత అందమైన ఈ క్యాంపస్ చుట్టూ యాత్రికులు ప్రయాణించేందకు అనువుగా ఇవి అందుబాటులో ఉంచారు. "పర్యావరణం (ఎన్విరాన్‌మెంట్), సాధికారిత (ఎంపవర్‌మెంట్), ఉపాధి (ఎంప్లాయ్‌మెంట్) అనే మూడు 3ఈ సిద్ధాంతాలపై ఈటీఓ మోటర్స్ పనిచేస్తుంటుంది. రామానుజాచార్య బోధనలకు అనుగుణంగా ఇది పనిచేస్తుంది. ప్రకృతిని రక్షించడంతో పాటుగా దీని వనరులు అయినటువంటి గాలి, నీరు, భూమి కాపాడటంతో పాటుగా సామాజిక సమానత్వంను ఆయన ప్రచారం చేశారు. ఈ ప్రాంతంలో 10వేల ఈవీ చార్జింగ్ పాయింట్లను రాబోయే ఐదేళ్లలో ప్రారంభించాలని కంపెనీ లక్ష్యంగా చేసుకుంది. ఈటీఓ మోటర్స్ ఇప్పుడు దేశవ్యాప్తంగా 30మెగా వాట్ల ఈవీ చార్జింగ్ మౌలికవసతులను ఏర్పాటు చేసింది మరియు బీఎస్ఈఎస్ మరియు టాటా పవర్ డీడీఎల్ తో భాగస్వామ్యం చేసుకుని నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్)లో స్మార్ట్ మరియు అందుబాటులోని చార్జింగ్ పరిష్కారాలను ఏర్పాటుచేసి భారతీయులు చార్జింగ్ మౌలిక వసతుల సవాళ్లను అధిగమించేందుకు తోడ్పడుతుంది. మేము 50 వాహనాలను కేవాడియా (గుజరాత్) వద్ద అందుబాటులో ఉంచడంతో పాటుగా భారతదేశంలో మొదటి 100% ఈవీ నగరంగా మార్చింది. 2070 నాటికి నెట్ జీరో ఉద్గారాలను సాధించాలనే భారతదేశ లక్ష్యానికి మద్దతునందించాలనే కంపెనీ నిబద్ధతకు తోడ్పాటునందిస్తుంది" రాజీవ్ వైఎస్ఆర్, వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ డెవలప్‌మెంట్, ఈటీఓ మోటర్స్ అన్నారు.

తమిళనాడు సీఎం స్టాలిన్‌ని కలిసిన వైసీపీ ఎమ్మెల్యే రోజా

చెన్నై, ఫిబ్రవరి 7:తమిళనాడు సీఎం స్టాలిన్ ను నగరి వైసీపీ ఎమ్మెల్యే రోజా ప్రత్యేకంగా కలిశారు. నగరి నియోజక వర్గానికి సంబంధించిన సమస్యలతో పాటు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తున్న తమిళుల సమస్యలను విన్నవించారు.

ఆంధ్రప్రదేశ్ లో ఉండి తమిళ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు తమిళ పాఠ్యపుస్తకాలు (మెట్రిక్యులేషన్ సిలబస్) ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఒక్కొక్క తరగతికు 1000 చొప్పున మంజూరు చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్‌స్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా సుమారు 5 వేల ఎనిమిది వందల ఎకరాల విస్తీర్ణంలో చేపడుతున్న కొసలనగరం పారిశ్రామిక పార్క్ నకు తమిళనాడు నుంచి పరిశ్రమలు రావడానికి, భారీ వాహనాల ట్రాన్స్పోర్టేషన్ రాకపోకలకు అనువుగా నేడుంబరం అరక్కోణం రోడ్డు ఎన్‌హెచ్ 716 నుంచి ఇండస్ట్రియల్ పార్కు చేరడానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు కోరారు.అతి ప్రధానంగా ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాలలో హ్యాండ్లూమ్ మరియు పవర్లూమ్ కార్మికులు ఒక కోటికి పైగా ఉన్నారని కరోనా తర్వాత ప్రపంచ దేశాలు టెక్స్ టైల్స్(Textile) ను చైనా దేశం నుండి దిగుమతి చేసుకోకపోవడం కారణంగా ప్రపంచం యొక్క వస్త్రా అవసరాలను మన దక్షిణ భారత దేశంలోని చేనేత మరమగ్గాల కార్మికులకు ఉపాధి కల్పించడం ద్వారా ప్రపంచ దేశాల అవసరాలను తీర్చడానికి చర్యలు తీసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డితో కూడా గతంలో చర్చించామని దీనిపై తగు సూచనలు, చర్యలు తీసుకోవాలని వివరించారు.అదే విధంగా ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాం తాలలో నివాసముంటున్న తమిళ కుటుం బీకులు చెన్నై మహా నగరంతోనూ తమిళ నాడులోని ప్రధాన పట్టణాల్లోనూ బంధుత్వ పరంగా అయినా, వ్యాపార పరంగా అయినా చాలా ఎక్కువ లావాదేవీలు కలిగి ఉన్నారని, అటువంటి వారికి తమిళనాడులో జనరల్ హాస్పిటల్స్ లో తమిళనాడు ప్రభుత్వ పౌరుడుకు ఉన్న సౌకర్యాలు అన్నింటిని కూడా చిత్తూరు, నెల్లూరు జిల్లాలో ఉన్న తమిళ కుటుంబీకులకు కూడా అదే సౌకర్యా లను వర్తింపజేయాలని రోజా విన్నవించారు.

పెళ్లిళ్లలో చోరీలు చేస్తున్న ముఠా.. నలుగురు మహిళలు, ఓ ఆటో డ్రైవర్ అరెస్టు..

హైదరాబాద్, ఫిబ్రవరి 7:పెళ్లిళ్లలో చోరీలకు పాల్పడుతూ.. అమాయకులను మోసం చేస్తున్న నలుగురు మహిళా దొంగలతో పాటు వారికి సహకరిస్తున్న ఆటో రిక్షా డ్రైవర్?ని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. మొన్న కల్కాజీలోని డిడిఎ ఫ్లాట్‌ల సమీపంలో ముగ్గురు మహిళలతో కలిసి రిక్షా ఎక్కినప్పుడు తన బ్యాగ్ నుండి లక్ష రూపాయలు కొట్టేశారని మాయాదేవి అనే మహిళ ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

ఈ కేసులో నిందితులను మమత, వర్ష, సుష్మ, శ్వేత, ఆటో డ్రైవర్? దినేష్‌గా గుర్తించామని, వారి దగ్గర నుంచి లక్ష రూపాయల నగదు, ఆటో రిక్షా కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ఇవ్వాల తెలిపారు. ఈ కేసులో ముమ్మరంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఆ ప్రాంతంలో అమర్చిన అన్ని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి నిందితుల జాడ కనిపెట్టారు. రిక్షాను అద్దెకు తీసుకుని.. నేరం చేసి అక్కడి నుంచి పారిపోయిన నలుగురు మహిళలను కూడా బాధితురాలు గుర్తించింది.

ఆటో డ్రైవర్ దినేష్ ను సీసీ కెమెరాల్లో గుర్తించిన పోలీసులు అతని ఇంటిపై దాడులు చేసి అరెస్టు చేశారు.. అతడిని విచారించగా మహిళా దొంగల ముఠా పెళ్లిళ్లలో దోపిడీలకు పాల్పడుతున్నట్లు మొత్తం పూసగుచ్చినట్టు చెప్పుకొచ్చాడు. ఆ మహిళలు ముందుగా తాము అనుకున్నట్టుగా ఓ ప్రదేశంలో కలుసుకునేవారని.. ఒకరితో ఒకరు రెగ్యులర్‌గా టచ్‌లో ఉండేవారని దినేష్ చెప్పాడు. పోలీసు బృందం ఘాజీపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో మాటు వేసి నలుగురు మహిళా దొంగలను అరెస్టు చేసింది. కాగా, వీరంతా మధ్యప్రదేశ్ నివాసితులుగా పోలీసులు తెలిపారు.

కొద్ది రోజుల క్రితం తాము ఢిల్లీకి వచ్చి పెళ్లిళ్లలో దొంగతనాలు చేసి అమాయకులను మోసం చేశామని నిందితులు పోలీసులకు తెలిపారు. డ్రైవర్ దినేష్ కూడా వారితో కుమ్మక్కయ్యాడు. అతని ఆటో రిక్షాను రోజూ రూ. 1500 చొప్పున కిరాయికి తీసుకుని ఢిల్లీలో చోరీలు చేస్తున్నట్టు ఒప్పుకున్నారు. ఫిబ్రవరి 2వ తేదీన ఓ మహిళ బ్యాంకు నుంచి బయటకు వచ్చి బ్యాగ్‌లో కొంత డబ్బు పెట్టడాన్ని గమనించిన ముఠా ఆమెను టార్గెట్ చేసుకుంది. ఆటోను బ్యాంకు బయట పార్క్ చేయాలని ఆటో డ్రైవర్‌ను కోరారు. ముగ్గురు మహిళలు ఆటోలో ఆ మహిళతోపాటు వెళ్లగా వారిలో ఒకరు దినేష్ నడుపుతున్న రిక్షాలో అనుసరించాడు. సుష్మ, వర్ష బ్యాంకు నుంచి డ బ్బుతో వచ్చిన మహిళ ఫోన్ చాటింగ్‌లో నిమగ్నమై ఉండగా.. మమత తన బ్యాగ్‌లోని డబ్బును బ్లేడ్‌తో కత్తిరించి ఆటో దిగేసి వెళ్లారు. ఆ తర్వాత వారిని అనుసరించి వచ్చిన మరో ఆటోలో ఎక్కి పారిపోయారు.

తెలంగాణ వచ్చాక రాష్ట్రంలో అప్రతిహత అభివృద్ధి

జనగామజిలా, ఫిబ్రవరి 7:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే రాష్ట్రంలో అప్రతిహతంగా అభివృద్ధి జరుగుతోందని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.జనగమకు సీఎం కెసిఆర్ రాక, బహిరంగ సభ సందర్భంగా వరంగల్ జిల్లా రాయపర్తి లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ,తెలంగాణ వచ్చాకే రాష్ట్రంలో అప్రతహతి అభివృద్ధి ప్రతి గ్రామానికి కోట్ల కొద్ది నిధులు వచ్చాయని అన్నారు.

గతంలో మంచినీటికి కూడా గతి లేదు.ఇప్పుడు గ్రామాలకు అన్ని మౌలిక వసతులు కలిగాయి. గ్రామాలు దేశానికి ఆదర్శంగా మారాయని అన్నారు. రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తూనే ఉన్నాయి.వచ్చే మార్చి నుంచి స్థలాలు ఉన్న అర్హులైన వాళ్లకు ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు.వచ్చే మూడేండ్ల లో దళితులు అందరికీ దళిత బంధురాజ్యాంగాన్ని సవరించాలనడం నేరం కాదని అన్నారు. కావాలని కొందరు కల్పిత వివాదం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాంటి వాటిని టిఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు.

రైతుకు ఇంతగా చేసిన ప్రభుత్వం దేశంలో ఉందా?రైతుల వ్యతిరేక చట్టాలు తెచ్చి, తోక ముడిచినది ఎవరు?కరెంట్ ను కూడా ప్రైవేట్ పరం చెయ్యాలని చూసింది ఎవరం?కేంద్రం మొండిగా వ్యవహరిస్తున్నది.అయినా సీఎం కేసిఆర్ ఎంతో అద్భుతంగా అభివృద్ధి, సంక్షేమాన్ని శ్రద్ధగా నిర్వహిస్తున్నారని మంత్రి కొనియాడారు.కనీవినీ ఎరగని రీతిలో మన రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని,ఇవన్నీ వివరించడానికే సీఎం కెసిఆర్ జనగామ సభ పెడుతున్నారని చెప్పారు. ఆ సభను సూపర్ సక్సెస్ చేయాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా కదలి రావాలని,అత్యధిక పార్టీ సభ్యత్వం ఉన్నటిఆర్ఎస్ ఇంటి పార్టీగా నిరూపించుకోవాలన్నారు. టిఆర్ఎస్ పవర్ ఏంటో చూపించాలని, జనగామ సభ ప్రతిపక్షాలకు సవాల్ గా నిలవాల అన్నారు.

ఉద్యోగులకు, పేదలకు మోసం చేయొద్దు: ఈటల



హైదరాబాద్, ఫిబ్రవరి 7:సీఎం కేసీఆర్ పట్ల ప్రజలకు విముఖత ఉందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఇవ్వాల ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ''కేసీ ఆర్ నెత్తిన శని ఉంది. అది గుంజకపోతాంది. దాన్నించి బయటపడాలని, నిర్మాణం చేసుకోవాలి అని చూస్తున్నారు.. కానీ, కూలిపోతుంది. ఇకనైనా దిగిరా.. ప్రజలకు విశ్వాసం కల్పించు. ఇదే మా భాష అని తెలంగాణను కించపరచకు" అన్నారు ఈటల రాజేందర్?.

రాష్ట్రంలోని దళితులందరికీ వెంటనే దళితబంధు డబ్బులివ్వాలని కోరారు. దళితులను మోసం, వంచన చేయవద్దని సూచించారు. మద్యం అమ్మడానికి కలెక్టర్లకి టార్గెట్ పెట్టి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మానిటర్ చేసే పరిస్థితి ఉందంటే.. ఎటుపోతున్నం కేసీఆర్ గారు అని వ్యంగంగా విమర్శలు చేశారు. జనాలకు మద్యం తాగించి ఆడపిల్లల పుస్తెలు తెంపి సంపాదిస్తున్నారని ధ్వజమెత్తారు.

ఉద్యోగుల విషయాన్ని లేవనెత్తుతూ.. "ఆంధ్రలో నేల ఈనిందా అన్నట్టు ధర్నా చేశారు. కేసీఆర్? నువ్వు కూడా ఎన్ని రోజులు బెదిరించి ఉద్యోగులను ఆపుతవు. కట్టలు తెంచుకున్న నాడు ఎవరూ ఆపలేరు" అని ఏపీ ఉద్యోగుల ఆందోళనను ఉదహరించారు. "ఈటల అమాయకుడే కావొచ్చు కానీ, ఉద్యమ బిడ్డ అని మర్చిపోవద్దు. భూమి ఆకాశం ఒకటి చేస్తా.. పేదవారికి నష్టం జరిగితే ఊరుకునేది లేదు" అని హెచ్చరించారు ఈటల రాజేందర్.

జేఎన్‌టీయూలో ర్యాగింగ్.. జూనియర్ల ఫిర్యాదుతో వెలుగులోకి..

అనంతపురం: జిల్లాలోని జేఎన్‌టీయూలో ర్యాగింగ్ కలకలం రేపింది. జూనియర్ విద్యార్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ర్యాగింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. వర్శిటీ చరిత్రలోనే ఏకంగా 18 మంది విద్యార్థులు సస్పెండ్ అయ్యారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.గత కొన్నాళ్లుగా రాష్ట్రంలో ర్యాగింగ్ అనేది వినిపించలేదు. తాజాగా జేఎన్టీయూలో ర్యాగింగ్ జరిగిన విషయం బయటకు రావడంతో సంచలనంగా మారింది. అనంతపురం జేఎన్‌టీయూలో ర్యాగింగ్ పడగ విప్పింది. బుద్ధిగా చదువుకోవాల్సిన చోట.. ర్యాగింగ్ పేరుతో అడ్డంగా బుక్కయ్యారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ల పట్ల అర్ధరాత్రుల్లో వెకిలీగా ప్రవర్తించడం, అలసిపోయేంత వరకు డ్యాన్సులు చేస్తూ అడ్డూఅదుపూ లేకుండా ఆకృత్యాలకు పాల్పడుతున్నారు.

రైల్వేను ప్రైవేటీకరించే ప్రశ్నే లేదు: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:: రైల్వేను ప్రైవేటీకరించే ప్రశ్నే లేదని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై ఒక మీడియా సంస్థ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం డబుల్ ఇంజన్ అభివృద్ధి నమూనాను అనుసరిస్తున్నదని తెలిపారు. రైల్వేలో ప్రభుత్వం మరింత కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో రైల్వేను ప్రైవేటీకరించే ప్రశ్న లేదన్నారు.

కాగా, రైల్వే ప్రయాణీకుల అనుభవాన్ని మార్చాలన్న దృక్పథం ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్నదని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రధానంగా మూడు దశల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదని చెప్పారు. కొత్త తరం రైళ్లను ప్రవేశపెట్టడం, రైల్వే స్టేషన్లను ఎద్ద ఎత్తున అభివృద్ధి చేయడం, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం అన్నవి ముఖ్యమని వెల్లడించారు.

మరోవైపు ఇప్పటికే ఎయిర్ ఇండియాను టాటా సంస్థకు అమ్మేసిన కేంద్ర ప్రభుత్వం, ఎల్ఐసీని కూడా అమ్మకానికి పెట్టింది. అలాగే ప్రైవేటు రైళ్లను ప్రవేశపెట్టడంతో రైల్వే ప్రైవేటీకరణపై ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తున్నది. కేంద్రం నిర్ణయాలు, చర్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రైల్వేను ప్రైవేటీకరించబోమని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హైదరాబాద్, ఫిబ్రవరి 7: రైతు సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఉద్ఘాటించారు. మార్కెట్ యార్డులో మార్క్‌ఫెయిడ్, సహకార సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న కందుల కొనుగోళ్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నదాతలు పండించిన ప్రతి పంటనూ ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ అండగా నిలుస్తుందన్నారు. రైతులు నాణ్యమైన కందులు అమ్మకానికి తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల భోజన్న, ఎంపీపీ తుల శ్రీనివాస్, బోథ్, నేరడిగొండ జడ్పీటీసీలు డాక్టర్ ఆర్ సంధ్యారాణి, జాదవ్ అనిల్, బోథ్ సొసైటీ చైర్మన్ కదం ప్రశాంత్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఎన్ జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ జీ సురేందర్ యాదవ్, టీఆర్ఎస్ కన్వీనర్ ఎస్ రుక్మణ్‌సింగ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు తాహెర్‌బిన్‌సలాం, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ప్రశాంత్, మార్కెట్ కమిటీ కార్యదర్శి రాము, సీఈవోలు బారె భూషణ్, బదుగు స్వామి, ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇక్కడ ఆత్మకమిటీ చైర్మన్ సుభాష్, ఎంపీటీసీ నారాయణ రెడ్డి, చట్ల ఉమేశ్, కే వెంకటరమణాగౌడ్, బీమ బుచ్చన్న, బీరం రవి, దేవిదాస్ ఉన్నారు.

విద్యార్థులు చదువుతోపా టు క్రీడల్లోనూ రాణించాలని బోథ్ ఎమ్మెల్యే రాథో డ్ బాపురావ్ పేర్కొన్నారు. ఇచ్చోడలో శనివారం టీఆర్ఎస్ నాయకుడు లోక శ్రీనివాస్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నదని తెలిపారు. ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ లోక శిరీశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్, నాయకులు దాసరి భాస్కర్, మేరాజ్ అహ్మద్, రాథోడ్ ప్రవీ ణ్, సిద్దావార్ వెంకటేశ్, రాథోడ్ ప్రకాశ్, నిమ్మల శివ కుమార్ రెడ్డి, గొనె లక్ష్మి పాల్గొన్నారు.

ఈదురు గాలులతో పాటు.. రేపు, ఎల్లుండి మోస్తరు వర్షాలు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:దేశంలోని అనేక ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయని.. ఢిల్లీలో ఈదురు గాలులతోపాటు రేపు, ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే చాన్స్ ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రేపు ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రత 19డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.అంతేకాకుండా కనిష్ట ఉష్ణోగ్రతలు మరింత తగ్గిపోతాయని, మంగళవారం నాటికి 8 డిగ్రీల కంటే తగ్గొచ్చని హెచ్చరించారు వాతావరణ శాఖ అధికారులు. కాగా, బుధవారం ఉష్ణోగ్రతల తగ్గుదలతో పాటు.. ఆకాశం మేఘావృతమై వర్షం కురిసే అవకాశాలున్నట్టు వెల్లడించారు.

సృజనప్రియ | సృజన నేడు
ప్రజల పక్షాన అక్షర సమరం

రజతోత్సవం సందర్భంగా కథలు, కవితల పోటీ

ఉత్తమ రచనలకు ఇదే మా ఆహ్వానం

'సృజనప్రియ'
మీ అందరి ఆదరాభిమానాలతో 25 వసంతాలు పూర్తి చేసుకుని రజతోత్సవ వేడుకలకు సమాయత్తమవుతున్న శుభతరుణమిది. ఈ సందర్భంగా ప్రత్యేక విశేష సంచికను తీసుకువస్తున్నాం. పాఠకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా దూసుకెళ్తున్న మన పత్రిక పట్ల మీరు చూపుతున్న ఆదరణ మమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేస్తోంది.

రోజీ పబ్లికేషన్స్ ద్వారా 'సృజనప్రియ' మాసపత్రిక స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా కథ, కవితల పోటీలు నిర్వహిస్తున్నాం. కథ/కవిత ఇతివృత్తం వర్తమాన సామాజిక పరిస్థితులను ప్రతిబింబించేదై వుండాలి. కథ, కవిత తప్పులు లేకుండా కాగితానికి ఒకవైపు మాత్రమే డి.టి.పి. చేసిన నాలుగు పేజీల కథ, ముప్పయి పరుసలు మించని ఉత్తమ కవితలకు ఆహ్వానం పలుకుతున్నాం. వస్తువు ఎంపికలో కవికి/కథకునికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. తమ కథ/కవ

రాజ్యాంగాన్ని సవరించాలనడం నేరం కాదు

జనగమ,ఫిబ్రవరి 7:అలాంటి వాటిని టిఆర్ఎస్ శ్రేణులు తిప్పి కొట్టాలని మంత్రి ఎర్రబెల్లి పిలుపునిచ్చారు.

జనగమకు సీఎం కెసిఆర్ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న వాళ్ళని నిలదీయాలన్నారు. రైతుకు ఇంతగా చేసిన ప్రభుత్వం దేశంలో ఉందా అని ప్రశ్నించారు. రైతుల వ్యతిరేక చట్టాలు తెచ్చి, తోక ముడిచినది ఎవరు అని అడిగారు. కరెంట్ ను కూడా ప్రైవేట్ పరం చెయ్యాలని చూసింది ఎవరు అని మండిపడ్డారు. కేంద్రం మొండిగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా సీఎం కెసిఆర్ ఎంతో అద్భుతంగా అభివృద్ధి, సంక్షేమాన్ని శ్రద్ధగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కనీవిని ఎరగని రీతిలో మన రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. ఇవన్నీ వివరించడానికే సీఎం కెసిఆర్ జనగామ సభ పెడుతున్నారని పేర్కొన్నారు. సీఎం సభను సూపర్ సక్సెస్ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జనం, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. అత్యధిక పార్టీ సభ్యత్వం ఉన్న మన ఇంటి పార్టీ టిఆర్ఎస్ పవర్ ఏంటో చూపించాలన్నారు. జనగామ సభ ప్రతిపక్షాలకు సవాల్ గా నిలవాలన్నారు. తెలంగాణ వచ్చాకే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. ప్రతి గ్రామానికి కోట్ల కొద్ది నిధులు వచ్చాయని చెప్పారు. రాష్ట్రంలోని గ్రామాలు దేశానికి ఆదర్శంగా మారాయని అన్నారు. గతంలో మంచినీటికి కూడా గతి లేదని, ఇప్పుడు గ్రామాలకు అన్ని మౌలిక వసతులు కలిగాయన్నారు. రాష్ట్రానికి అనేక అవార్డులు వస్తూనే ఉన్నాయని చెప్పారు. వచ్చే మార్చి నుంచి స్థలాలు ఉన్న అర్హులైన వాళ్లకు ఇండ్లు ఇస్తామన్నారు. వచ్చే మూడేండ్లలో దళితులు అందరికీ దళిత బంధు అందుతుందని చెప్పారు.

ఆయన సీఎంగా ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టం : మంత్రి సత్యవతి

మహబూబాబాద్, ఫిబ్రవరి 7:: రాష్ట్ర ప్రజల కష్టాలు, ఈ ప్రాంత సమస్యలు అణువణువున తెలిసిన నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం అని గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

సోమవారం కేసముద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజల ముఖాల్లో నిత్యం చిరునవ్వు ఉండాలని ఆశించి అనేక కార్యక్రమాలు చేస్తున్న సీఎం కేసీఆకు మరింత శక్తిని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులుగా తామంతా ఇక్కడి ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు.అనేక మంది దాతల సహకారంతో శబరిమలలో ఉన్నట్లు 18 మెట్లతో ఈ దేవాలయాన్ని అద్భుతంగా నిర్మించిన వారందరికి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో మంత్రితో మహబూబాబాద్ ఎంపీ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, బయ్యారం ఖంఆూ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పార్టీ నేతలు నూకల శ్రీ రంగారెడ్డి, పద్దిరాజు రవిచంద్ర, సీతా మహాలక్ష్మి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

ఆరంభం అదిరిపోవాలి..ప్రతిపక్షాలు దద్దరిల్లాలి : మంత్రి ఎర్రబెల్లి

జనగమ, ఫిబ్రవరి 7:రాష్ట్రంలో మొదటి టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం జనగామలో జరుగనుంది. కావున ఆరంభ వేడుకలు అదిరిపోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

ఈ నెల11న జనగామకు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా స్టేషన్ ఘనపూర్‌లో నియోజవర్గ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలాల వారీగా కార్యకర్తలు, పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులతో మంత్రి సమావేశం నిర్వహించారు. సభ ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ అత్యంత సంతోషపడే విధంగా, ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా జనగామ బహిరంగ సభ సక్సెస్ అయ్యేలా పని చేయాలన్నారు. బీజేపీ నేతలు ఏవేవో కూతలు కుస్తున్నరు.

వాళ్ల వెకిలి, మకిలి మాటలు తిప్పికొట్టే విధంగా టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తయారు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో టీఆర్ఎస్ కార్యకర్తలు పులుల్లా ఉండాలి. ఏ ఒక్క హామీని నెరవేర్చని బీజేపీ అబద్ధపు ప్రచారాలను దీటుగా తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

గ్రామాలకు గ్రామాలుగా తరలి వచ్చి జనగామ సభను సక్సెస్ చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సాంబారు సమ్మరావు, లింగాల ఘనపూర్ జెడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 7:(నేటినిజం ప్రతినిధి): జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు టాస్క్ఫోర్స్ డిఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో టాస్క్ఫోర్స్ ఎస్.ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో సోమవారం గంభీరావుపేట్ మండలం,గజసింగవరనీ గ్రామంలో కొండ అనిల్ కుమార్, తండ్రీ రాములు,35 ననీ; లు, అనే వ్యక్తిరాజరాజేశ్వర కిరాన షాప్ లో నిషేధిత గుట్కా విలువ అందజ 12000/ -రూపాయలు అమ్ముతున్నాడాన్నా నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ను పట్టుకోవడం జరిగింది.అట్టి గుట్కా ప్యాకెట్ల స్వాధీన పరుచుకొని గుట్కా ను వ్యక్తిని తదుపరి విచారణ నిమిత్తం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందిని,అలాగే జిల్లాలో ఎవరైనా ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్ల అమ్మితే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భముగా అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నారనే సమాచారం ఉంటే డయల్ 100, కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది రమేష్,తిరుపతి,రాజేష్ ఆక్సర్ లు పాల్గొన్నారు..

బాధితులకు న్యాయం చేయటానికి ప్రజాదివస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 7:(నేటినిజం ప్రతినిధి):బాధితులకు న్యాయం చేయడానికి ప్రజదివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.సోమావారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ లో 09 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ చర్యలుతీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఫిర్యాదులు పెన్డింగ్ పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఎస్ హెచ్ ఓ లను ఆదేశించినట్లు చెప్పారు. సివిల్ సమస్యలను కోర్టులో పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు.భూమిని నమోదు చేయమని లేదా పౌర వివాదాలకు పాల్పడాలని మరియు పరిష్కారాలు చేయమని పౌరులను ఎవరైనా బెదిరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము మరియు ఇలాంటి సంఘటనలకు సంబంధించి ప్రజలు మా కార్యాలయానికి వచ్చి పిర్యాదు చేయవచ్చు..

×సివిల్ తగాధల్లో ఏ అధికారి కూడా తలదూర్చకిడదని ఏ అధికారి ఐన సివిల్ తగాధల్లో ఇబ్బందికి గురిచేస్తే నేరు గా జిల్లా పోలీస్ కార్యాలయంలో పిర్యాదు చేయవచ్చు అని జిల్లా ఎస్పీ చెప్పారు

మావోయిస్టుల డంప్ లభ్యం..

ములుగు, ఫిబ్రవరి 7::భారీగా బయటపడ్డ మందుగుండు సామగ్రి ములుగు జిల్లాలో మావోయిస్టుల మందుగుండు సామగ్రిని పెద్ద ఎత్తున పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాజేడు మండలం పెనుగోలు అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా డంప్ ఆనవాళ్లు కనిపించాయి. పామూరు వెళ్లేదారిలో మందుపాతరకి అమరచ్చే వైర్ కనిపించగా దాని ఆధారంగా తనిఖీలు చేపట్టారు. దీంతో ఈ భారీ డంప్ బయటపడింది. ఈ డంప్‌లో ఒక ప్రెషర్ కుక్కర్, ఎక్స్ వైర్ 20 మీటర్స్, కోడెక్స్ వైర్, డిటోనేటర్స్ 2, పెట్రోల్ స్వాధీనం చేసుకున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ తెలిపారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి -ప్రైవేటు ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంచాలి

-శ్రీ రక్ష మల్టీ స్పెషలిస్ట్ ఆస్పత్రికి ప్రారంభోత్సవంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యా ల కొండ అరుణ రాఘవరెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 7:(నేటినిజం ప్రతినిధి):ప్రజలకు మెరుగైన వైద్యం అందించినప్పుడే ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు. సోమవారం వేములవాడ పట్టణ రెండో బైపాస్లో శ్రీ రక్ష మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవరెడ్డి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి ప్రారంభించారు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వైద్యుడు సమాజహితం కోసం పాటుపడాలని కోరారు .వైద్యో నారాయనో హరి అని పెద్దలు అన్నట్టు వైద్యులు ప్రాణదాతల ని వారిని గౌరవించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ .సుమన్ మోహన్రావు మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డంహన్మండ్లు,కౌన్సిలర్లు బింగి మహేష్, యాచమనేని శ్రీనివాస రావు, సిరిగిరి చందు, అజయ్, మధు, తెరాస టౌన్ అధ్యక్షులు పుల్కం రాజు,హాస్పిటల్యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

రికార్డు లెవల్లో ఉక్కు టర్నోవర్.. కరోనా కాలంలోనూ తగ్గని జోరు..

విశాఖపట్నం, ఫిబ్రవరి 7:: కరోనా కష్టకాలంలో సైతం విశాఖ ఉక్కు (ఆర్ఐఎన్ఎల్) వేల కోట్లు టర్నో వర్ సాధించి రికార్డులు దిశగా పరుగులు తీస్తుంది. ప్రస్తుత ఏడాదికి సంబంధించి (కేవలం పది నెలలు) ఇప్పటి వరకు రూ. 22,228 కోట్ల టర్నోవర్‌ను సాధించి ంది. స్టీల్ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో టర్నోవర్ సాధించడం ఇదే ప్రథమం. గత ఏడాది రూ. 20,844 కోట్ల టర్నోవర్‌ను సాధించిన విశాఖ స్టీల్‌ప్లాంట్ తాజాగా ఆ రికార్డును బద్దలు చేసింది. ఇక జనవరి మాసాంతానికి సంబంధించి 5,38,986 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను సాధించి రూ. 2871 కోట్ల విక్రయాలు జరిపింది. ఇది కూడా అతి పెద్ద విక్రయం కావడం గమనార్హం. ఇక ఎగుమతులకు సంబంధించి జనవరి వంకు పరిశీలన గావిస్తే రూ. 4,838 కోట్ల టర్నోవర్‌గా సాధించింది. 47 శాతం వృద్ధిని సాధించినట్లుగా అధికారులు ప్రకటించారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో విశాఖఉక్కు టర్నోవర్ సాధించినప్పటికి కేంద్రం సదరు సంస్థను ప్రయివేటీకరణ చేయడానికి ఇప్పటికే నిర్ణయించుకుంది. అయితే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించినట్లు అయితే మరింత లాభాల బాట పట్టనుందని కార్మిక సంఘాలు పేర్కొంటు న్నాయి. అంతేకాకుండా విశాఖ స్టీల్‌ను ప్రయివేటుపరం చేయవద్దని ఏడాది కాలంగా ఉద్యోగ , కార్మిక, ప్రజా సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైనా విశాఖ ఉక్కును ప్రయివేటీకర ణను విరమించుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఫిర్యాదు దారులకు త్వరితగతిన న్యాయం చేస్తాం : ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 7:కోవిడ్ నేపథ్యంలో సోమవారం జిల్లా ఎస్పీ సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆన్ లైన్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి ఆన్ లైన్ లో 39 ఫిర్యాదులు వచ్చాయి. ఆన్ లైన్ లో ఫిర్యాదు దారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదు లో ప్రధానంగా హెచ్డీఎఫ్సి బ్యాంకు ఉద్యోగానికి ఎంపికైనవని సైబర్ నేరగాళ్ళు ఫోన్ కు మేసేజ్ చేసి, అన్ లైన్ లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, హెచ్ ఆర్ డిపార్టుమెంట్ నుండి ఆన్ లైన్ ఎగ్జామినేషన్ రౌండ్ ఉంటుందని అందులో సక్సెస్ అయితే హెచ్ డి ఎఫ్సీ బ్యాంకులో అకౌంటెంట్ ఉద్యోగం ఉంటుందని, ఆన్ లైన్ లోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అని, బ్యాంకు అక్కౌంట్ ఓపెన్ చేయాలని, మొత్తం రూ. 17,500 ఫోన్ పే లో వేయించుకుని సైబర్ నేరగాళ్ళు మోసం చేశారని కర్నూలు అశోక్ నగర్ కు చెందిన వినోద్ కుమార్ ఫిర్యాదు చేశారు.

అలాగే భర్త అత్త, మామలు తనను బెదిరిస్తూ మానసికంగా వేధిస్తున్నారని నంద్యాల, కాంతినగర్ కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. తన టిప్పర్లను, క్రషింగ్ మెషిన్ లను ఇతరులకు అమ్మివేసిన వారి పై చర్యలు తీసుకోవాలని నంద్యాల, వెంకటాచలం కాలనీకి చెందిన ఇస్మాయిల్ ఫిర్యాదు లో పేర్కొన్నారు. తన పై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పెద్దకడుబూరు గ్రామానికి చెందిన రాముడు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా హామీ ఇచ్చారు.

గ్యాస్ ట్యాంకర్ పేలి ఇద్దరు మృతి

సూర్యాపేట, ఫిబ్రవరి 7:: గ్యాస్ ట్యాంకర్ పేలి ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యాపేట పట్టణంలో జరిగింది. సూర్యాపేట కొత్త బస్టాండ్ జాతీయ రహదారిపై ఈరోజు ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితులను, మృతదేహాలను స్థానిక సూర్యాపేట జనరల్ ఆసుపత్రి పట్టణ ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు హుటాహుటిన తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జెడ్పీ చైర్మన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 7:(నేటినిజం ప్రతినిధి):జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ గారి క్యాంప్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం నూతన సంవత్సరనీ క్యాలెండర్ మరియు డైరీ ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి ఆవిష్కరించారు

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ కౌటిల్య రెడ్డి, అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

మీ కోసం

నేటినిజం లో.. 'స్వీయ పరిచయవేదిక' త్వరలో...

వారం, వారం వర్ధమానులు, ప్రవర్ధమానులు తమ రచనల్ని అందించడానికి అనువైన పత్రికగా భాసిల్లుతున్న 'నేటినిజం" మరో కొత్త శీర్షికకు త్వరలో శ్రీకారం చుట్టబోతోంది. అనేక మంది కవులు, కవయిత్రులు తమ సాహితీ ప్రస్థానాన్ని 'నేటినిజం' స్వాగత తోరణం ద్వారానే ప్రారంభించిన వారున్నారు. ప్రసిద్ధులుగా తమ రచనల ద్వారా పాఠకుల హృదయాల్లో చోటు చేసుకున్న వారం సైతం చాలా మంది క్రమం తప్పకుండా పత్రికను ఆదరించి, ఆశీర్వదిస్తున్నారు.

కొత్తగా కలంపట్టే వారికి ప్రేరణనందించే విధంగా ప్రసిద్ధ కవులు, రచయితలు తమ రచనల ద్వారా 'నేటినిజం'లో ప్రేరణనందించడాన్ని చూస్తున్నాం. సాహిత్య సృజన చేస్తున్న కవులు, కవయిత్రులు, రచయితలు, రచయిత్రులను పరిచయం చేసేందుకు లోగడ 'నేటినిజం' ద్వారా విశేష కృషి జరిగిన విషయం మీకు తెలిసిందే.. ఇదే క్రమంలో కలం పట్టి సామాజిక వైతన్యానికి కృషి చేస్తున్న సృజనకారులు తమకు తామే స్వీయ పరిచయం చేసుకునేందుకు.. 'నేటినిజం' ముందుకు రాబోతున్నది. 'స్వీయ పరిచయ వేదిక' అన్న శీర్షికతో ప్రతివారం సాహితీ కెరటాల ద్వారా అందించాలని సంకల్పిస్తున్నాం..

ఈ సందర్భంగా దిగువ సూచనలు గమనించి తమ పరిచయాన్ని తామే పంపించగలరని కోరుతున్నాం..

సూచనలు:

1) ఇదివరకే తమ రచనల ద్వారా సాహితీ లోకానికి కవులుగా, రచయితలుగా, పరిచయమున్నప్పటికీ.. మీ, మీ మాటల్లోనే మీ గురించి రాసిన పరిచయ వాక్యాలను ఇంకా సమగ్రంగా సాహితీ బంధువులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రారంభించబడుతున్న శీర్షిక ఇది. కనుక వాస్తవ విషయాలనే ప్రస్తావిస్తారన్న విశ్వాసముంది. వాస్తవాలనే పంపాలన్న సంగతి చెప్పాల్సిన అవసరం లేదు.

2) పేరు, వృత్తి, చిరునామా.. ఇత్యాది విషయాలను మొదట పేరాలో మీకు మీరే పరిచయం చేసుకోవాలి.

3) రచనా వ్యాసంగంలోకి కవిగా, రచయితగా ప్రవేశించిన సం॥... తమ తొలి రచన.. ఇత్యాది వివరాలు సంక్షిప్తంగా రాయాలి.

4) సాహితీ లోకంలో సృజనకారులుగా అడుగులు వేయడానికి మీకు ప్రేరణనిచ్చింది ఎవరు? వారికి సంబంధించి మీకు ఏ రచన ప్రభావితం చేసింది? వివరాలు సంక్షిప్తంగా రాయాలి.

5) ఇప్పటి వరకు రాసిన కవితలసంఖ్య, వ్యాసాల సంఖ్య, కథలు.. ఇతరత్రా ప్రక్రియల్లో మీరు ప్రదర్శిస్తున్న ప్రతిభకు సంబంధించిన వివరాలు-సంక్షిప్తంగా..

6) మీరు వెలువరించిన గ్రంథాలు.. ప్రక్రియలు.. ఏయే సంవత్సరాల్లో.. తదితర వివరాలు.. పుస్తకాల పేర్ల జాబితాను పొందుపరచాలి.

7) మీరు పొందిన సాహిత్య పురస్కారాలు.. లిస్ట్ పొందు పరువచ్చు. పొందుపరిచే క్రమంలో.. ముఖ్యమైన వాటినే ప్రస్తావించాలి.

8) మీరు పొందిన బిరుదులు-వివరాలు-అందించిన సంస్థలు-వాటి వివరాలు

9) మీరు రచించిన కవితల్లో/ కథల్లో/ రచనల్లో మీకు బాగా నచ్చింది ఏమిటి? వివరాలు సంక్షిప్తంగా పొందుపరచవచ్చు.

10) మీరు పాల్గొన్న సభల్లో మీకు బాగా నచ్చిన సభ.. వివరాలు అందించండి.

11) ప్రసిద్ధ కవులు-రచయితలతో సభను పంచుకున్న సభలనూ వివరించవచ్చు.

12) మీ ద్వారా సాహితీకారులకు పురస్కారాలు అందిస్తే వివరాలు తెల్పండి.

13) మీరు ఏదైనా పత్రికకు కాలమిస్టుగా వ్యవహరిస్తే.. వివరాలు రాయాలి.

14) మీరు వెలువరించిన గ్రంథాలకు సంబంధించిన గ్రంథాల టైటిల్ పేజీలను మీకు ఇష్టమైన వాటిని **ఐదు**కు మించకుండా పంపాలి.

15) మీ సాహిత్య ప్రస్థానంలో మీరు పాల్గొన్న సభలకు సంబందించిన ఫోటోలు ఉంటాయి. వాటిలో కూడా అతి ముఖ్యమైన వాటిని ఎంపిక చేసుకుని **ఐదింటి**ని మాత్రమే పంపాలి.

16) మీ రచనలపై ఏ విశ్వ విద్యాలయంలోనైనా పాఠ్యాంశాలుగా నిర్ణయింపబడితే వాటి వివరాలు ఇవ్వండి.

17) మీ రచనలపై ఏ విశ్వవిద్యాలయంలోనైనా పరిశోధనలు జరుగుతున్నట్లయితే వివరాలు.. అందించండి..

18) సాహిత్య సంస్థల నిర్వహణలో మీకున్న భాగస్వామ్యం వివరాలు-

19) ఇప్పుడొస్తున్న కవిత్వం/ కథలు/ ఇతర సాహిత్యంపై మీ అభిప్రాయం.

20) మంచి కవిత్వానికి/ కథకు/ రచనకు ఉండాల్సిన లక్షణాలు.. ఎలా ఉండాలని కోరుకుంటున్నారు?

21) ఇప్పుడొస్తున్న అంతర్జాల కవిత్వ సమూహాలు.. కవిత్వ సృజన జరుగుతున్న తీరు తెన్నులపై మీ అభిప్రాయం.

22) ఆధునిక సమాజంలో ఏ విధమగు సాహిత్యం/ కవిత్వం/ కథలు రావాలని కోరుకుంటున్నారు?

23) మీ లేటెస్ట్ పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో పంపాలి.

పై అంశాల్లో మీకు సంబంధించిన వివరాలు ఉంటేనే మీ పరిచయ వ్యాసంలో పొందుపరచాలి. సంబంధం లేని అంశాలను వదిలేయాలి.. 'ఏమీ లేవు' అని పేర్కొనవలసిన అవసరం లేదు.

వివాదాస్పదమైన విషయాలను రచనలను అసలే ప్రస్తావించకూడదన్న విషయం మీకు తెలియందికాదు.

స్వీయ పరిచయానికి సంబంధించి మీరు ఇంకేమైనా ప్రస్తావించ దలుచుకుంటే ప్రస్తావించవచ్చు.

మీ పరిచయం వ్యాసం మూడు అరఠావులకు మించకూడదు.

బాగా ఆలోచించాకే విశేషాల వివరాలు పొందుపరచాలి. మళ్లీ మార్పులు-చేర్పులు చేయడానికి వీలుండదు.

'నేటినిజం'లో మీ పరిచయాన్ని ముద్రించే విషయంలో తుది నిర్ణయం సంపాదకులదే..

ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకు.. ఫోన్ సంప్రదింపులకు అవకాశం లేదు.

వీలు వెంబడి క్రమంగా ఒక్కోవారం ఒక్కో సృజనకారుని పరిచయం ప్రచురించడం జరుగుతుంది. మీ వంతు వచ్చేవరకు వేచి ఉంటారన్న విశ్వాసముంది.

ఇంకా ఆలస్యం దేనికి?

పై సూచనలు పాటిస్తూ మీ పరిచయ వ్యాసం రాసి పంపండి..

E-mail : netinizam2020@gmail.com

- బైస దేవదాసు
సంపాదకులు: 'నేటినిజం'

మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఔదార్యం..!

-స్వంత ఖర్చులతో దుర్గమ్మ గడ్డ ఉర్దూ మీడియం స్కూల్లో ముగ్గురు టీచర్ల ఏర్పాటు

-విద్యార్థుల విజ్ఞప్తికి స్పందించిన ఎంఐఎం నేత

కరీంనగర్ ఫిబ్రవరి 7: (నేటినిజం ప్రతినిధి): మాజీ డిప్యూటీ మేయర్ ఎంఐఎం నేత మహమ్మద్ అబ్బాస్ సమీ గొప్పగా ఔదార్యాన్ని చాటారు. సోమవారం నగరంలోని 5వ డివిజన్ లో గల దుర్గమ్మ గడ్డ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో తన స్వంత ఖర్చులతో ముగ్గురు ఉపాధ్యాయినిలను సమకూర్చారు. గత కొద్దిరోజుల క్రితం తమ పాఠశాలలో ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారని, సిలబస్ పూర్తి కావడం లేదని దీనితో తమ చదువు ముందుకు సాగడం లేదని దుర్గమ్మ గడ్డ పాఠశాల విద్యార్థులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ, ఉపాధ్యాయులు అబ్బాస్ సమీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంఐఎం నేత అబ్బాస్ సమీ నెల నెలా జీతాలను తానే ఇస్తానని, తన స్వంత ఖర్చులతో ముగ్గురు ఉర్దూ ట్రైన్డ్ టీచర్లను సమకూర్చారు.

స్కూల్ హెడ్మాస్టర్ ఇజాజ్ ఫాతిమా అధ్యక్షతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. మాజీ డిప్యూ టీ మేయర్ అబ్బాస్ సమీ, కో కార్పొరేటర్ డివిజన్ 5 అజర్ దబీర్ తెలంగాణ ఉర్దూ ట్రెండ్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన సలహాదారు సర్వర్ షా బియాబానీ, అధ్యక్షుడు సయ్యద్ ముతహరుద్దీన్ హాజరయ్యారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యపై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చేసిన ఫిర్యాదు మేరకు అబ్బాస్ సమీ.. ముగ్గురు ట్రైన్డ్ టీచర్లయిన మేరాజ్ ఫాతిమా, నిషాత్ సుల్తానా, రుఖియా తబస్సుమ్‌లను నియమించారు. ఈ సందర్భంగా అబ్బాస్ సమీ, అజహర్ దబీర్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని, చదువుకు ఇబ్బందులు ఎదురైతే వాటిని అధిగమించేందుకు ఎప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ అబ్బాస్ సమీ.. అజహర్ దబీర్ లను శాలువా కప్పి సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు అమ్మీనా బేగం, పాఠశాల యాజమాన్య కమిటీ సమీకి కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.